THE LARGEST CIRCULATED TELUGU DAILY FROM THE CAPITAL

గోలకొండపత్రిక

సంపాదకుడు: ఎన్ నరోత్తమరెడ్డి, ఎం. ఏ.

సంపుటి 18 సంచిక 204 | హైద్రాబాదు మంగళవారం 3 ఆగస్టు 1965 4 పేజీలు 7 పైసలు | స్థాపితం: 1926 రి. నెం. H 92

గోలకొండపత్రిక చందారేట్లు

సంవత్సరానికి	రు. 27-00
అర్ధ సంవత్సరానికి	,, 14-00
8 నెలలకు	,, 7-00
విడిశాపీ	7 పైసలు
ఆదివారం సంచిక	10 పైసలు

మూడు నెలలకు తక్కువ చందా తీసుకోబడదు.

గ్రామాల్లోవారి తలసరి ఆదాయం 42 పైసలు

న్యూఢిల్లీ, ఆగస్టు 2

ఒక స్వచ్ఛంద పరిశోధనా సంస్థ గ్రామాలలో జరిపిన సర్వే ప్రకారము మన దేశములోని 864 మిలియన్‌ల గ్రామ జనాభాలో దామాషా దినసరి తలసరి ఆదాయము 42 పైసలని తేలినట్లు అప్లయిడ్ ఎకనమిక్ రిసెర్చి కౌన్సిల్ డైరెక్టర్ జనరల్ డా॥ పి. ఎస్. లోకనాథన్ తెలిపారు. (డా॥ లోహియా లెక్క ప్రకారం ఈ ఆదాయం 19 పైసలు). దేశవ్యాప్తంగా 820 చోట్లు ఎన్నుకొని 8527 కుటుంబాల వారిని కలిసి ఆసంస్థ ఈసర్వే కావించింది. 10 మిలియన్ ప్రజలున్న స్వల్పాదాయవర్గము ఆదాయం 27 పైసలట. గ్రామస్థుల సరాసరి తలసరి ఆదాయము 68 పైసలని తేలింది.

డిసెంబరులోగానే రేషనింగ్

పదేళ్లపాటు అదనపు పన్నుల ఛాలెంజిని ఎదుర్కోవాలని ముఖ్యమంత్రి అభిప్రాయం

హైదరాబాద్, ఆగస్టు 2

జాతీయాహార విధాన నిర్ధారణ సంఘము చేసిన సిఫారు మేరకు జంటనగరాలలో రేషనింగు డిసెంబరులోపునే చట్టబద్ధముగా ప్రవేశపెట్టబడవచ్చునని నేడు ఢిల్లీనుండి తిరిగివచ్చిన పిమ్మట ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి విలేఖరులగోష్ఠిలో తెలిపారు. 12 ఔన్సులలో 8ఔన్సుల బియ్యము ఇవ్వబడాలని దక్షిణాది రాష్ట్రాల ముఖ్యమంత్రులు కోరారట.

రేషన్ దుకాణాల ఏర్పాటు, నిర్వహణ, ఆహారమండలాల సరిహద్దులలో అక్రమ రవాణాలు లేకుండా జాగ్రత్తలు మున్నగు కార్యక్రమాలకయ్యే వ్యయమంతా కేంద్రమే భరిస్తుందని శ్రీబ్రహ్మానందరెడ్డి వివరించారు. పట్టణాలలో కొనుగోలు శక్తి పెరిగినందున పరోక్షమైన కంట్రోలు అవసరం కాబట్టి రేషనింగ్ ఉద్దేశించబడిందని ఆయన అన్నారు

విజయవాడవంటి పట్టణాల్లో రేషనింగ్ విషయము మరో ఏడాది తరువాత రాష్ట్రము యోచిస్తుందని ఆయన వివరించారు.

ఫెర్టిలైజర్ల సమస్య

రాష్ట్రానికి ఫెర్టిలైజ్ల అవసరతను గురించి తాను ఢిల్లీలో పెద్ద పెట్టున ఆందోళన వ్యక్తపరిచి వచ్చానని ఆహార ధాన్యాలతోపాటు ఫెర్టిలైజర్లుకూడా కొన్ని రేవుపట్టణాల్లో పడి ఉన్నాయనీ ఏమైనా కోటాయించిన దానికన్న ఎక్కువ మొత్తములోనే ఫెర్టిలైజర్లు రాష్ట్రానికి సప్లయి కాగలవుగాని కిందటేడు లభించినంత లభించక పోవచ్చునని ముఖ్యమంత్రి తెలియజేశారు.

వాల్గో ప్రణాళిక

రాష్ట్ర వాల్గో ప్రణాళిక అవసరాల దృష్ట్యా తయారు చేయబడిన 700 కోట్ల అంచనాలో పెద్దగా మార్పు లేదనీ ఉండే వీలులేదని కూడా శ్రీ బ్రహ్మానందరెడ్డి అన్నారు. వ్యవసాయ రంగములో తగ్గించేది ఉండదు, ఇరిగేషన్ విద్యుచ్ఛక్తి అవసరాల దృష్ట్యా అందుకోతకు వీలులేదు అని ఆయన అన్నారు.

పన్నులు

ఇకపోతే ప్రణాళికా వ్యయము లోనుండి అదనపు ఆదాయ కల్పనకు సంబంధించిన ఛాలెంజిని రాష్ట్ర ప్రభుత్వము ఎదుర్కోకతప్పదనీ వాల్గోయిదు ప్రణాళికలు చాలా గడ్డుస్థాయిలో ఉంటాయనీ ఈరెండు ప్రణాళికల్నీ నెళ్ళదీసుకోగలిగితే అనంతరము అదనపు పన్నుల అవసరము ఉండబోదనీ శ్రీబ్రహ్మానందరెడ్డి చెప్పారు. రాష్ట్రాల మధ్య పన్నుల విషయములో కూడా ఒక సమానత్వము ఉండడము అవసరమనీ లేకపోతే రాష్ట్రాల మధ్య ఏదో రకముగా లావాదేవీలు వ్యాపారాలు సాగుతూనే ఉంటాయనీ ముఖ్యమంత్రి ప్రస్తావించారు.

వ్యవసాయ కార్మికుల స్థితిగతుల అభివృద్ధి

అవశ్యకమని ఉపరాష్ట్రపతి వివరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 2

వ్యవసాయ కార్మికుల ఆర్థిక పరిస్థితుల అభివృద్ధిపరచడం సాంఘిక అసమానత్వాల తొలగించడం దేశ ఆర్థిక అభివృద్ధికై సాగుతున్న కృషిలో భాగం కావాలని భారత ఉపాధ్యక్షులు డాక్టరు జాకీర్ హుసేన్ నేడు పేర్కొన్నారు.

మనదేశంలో వ్యవసాయ కార్మికుల సంఖ్య దాదాపు 80 మిలియన్‌ల వరకు గలదు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థను అభివృద్ధిచేయడంలో అధిక సంఖ్యాకులగు వీరి స్థితిగతుల బాగుపరచాలి అని కోరారు.

ఉపాధ్యక్షులు డాక్టర్ జాకీర్ హుసేన్ వ్యవసాయ కార్మికుల అఖిల భారత గోష్ఠిని ప్రారంభించారు.

వ్యవసాయ అభివృద్ధికి వ్యవసాయ కార్మికుల అభివృద్ధి ముఖ్యమని వీరన్నారు.

సంప్రదింపులవల్లనే వియత్‌నాం సమస్యా పరిష్కారం

యుగాండా ప్రధాని అభిప్రాయం

కొత్తఢిల్లీ, ఆగస్టు 2

వియత్‌నాంలో యుద్ధం మరికొంత కాలం కొనసాగితే తీవ్రతరమై రాజకీయ సంప్రదింపుల ద్వారానే పరిష్కారం కాక తప్పదని, వియత్‌నాం పరిస్థితిపై వ్యాఖ్యానిస్తూ యుగాండా ప్రధాని డాక్టర్ ఒబోటే అన్నారు. వీరింతకు పూర్వం మాస్కో, పీకింగ్, లండన్‌లను సందర్శించి వచ్చారు.

భారతదేశంలో పదిరోజులపాటు అధికార పర్యటన జరిపే నిమిత్తం వీరు వచ్చారు. పాలం విమానాశ్రయంలో యుగాండా ప్రధానికి భారత ప్రధాని స్వాగతమిచ్చారు. విదేశాంగ మంత్రి శ్రీ స్వరణ్‌సింగ్, నగర మేయరు విమానాశ్రయంలోనికి వచ్చారు.

చైనా వాయకు తోడ్పడ్డ "విప్లవాన్ని" గూర్చి తాము చర్చించామని, ఈ విషయంమీద తమ అభిప్రాయాన్ని వారికి చెప్పామని వీరన్నారు.

ఆఫ్రికా విప్లవాన్ని గూర్చి వారి భావాలేమిటని వ్యతిరేకవాదికి గల ప్రశ్నకు సమాధానంచెబుతూ, ఒకోసారి ఆ విప్లవమైనా కొన్ని ముఖ్య ఉపద్రవాలు చేయవన్నామని వారు తనకు చెప్పారని అవి వచ్చేవరకూ వేచిఉండుమని చెప్పారు.

తాము చైనా వాయకులతో ఆఫ్రికా ప్రతినిధిగా మాట్లాడలేదని, ఆఫ్రికాదేశాల అభిప్రాయాలను వారికి వివరించానని చెప్పారు.

ఆడవాళ్ళకు సోకే విచిత్రమైన "నవ్వుతూచావు" వ్యాధి

పోర్టుమోర్స్‌బీ (న్యూగినియా), ఆగస్టు 2

న్యూగినియాలోని తూర్పు మెట్ట ప్రదేశాల్లో నివసిస్తున్న 8వేల మంది స్త్రీలు, బాలికలు అందరూ "కురు" అనుపేరుతో పిలువబడే తిరుగులేని ఒక అసాధారణ విచిత్ర వ్యాధికి బలికాకతప్పదని ఒక వైద్య నిపుణుడు నేడు వెల్లడించాడు.

సర్ మక్ఫర్లేన్ బర్నెట్ అను ఈ న్యూగినియా వైద్య పరిశోధనా సలహా సంఘము అధ్యక్షుడు ఈ కొత్త వ్యాధి ఆడవారికే సోకుతుందనీ సోకిన తరువాత ఆరునుండి 12 నెలల లోపు మృత్యువు భాయమనీ అన్నాడు. ఈ వ్యాధి మెదడుకు వస్తుందట. దానితో నరాలపై పక్షవాతపు అర్థంలేని కులుకులు, ముఖములోని అంగాలు వంకరలు తిరుగుతూ వక్రించడము ప్రారంభమవుతుందట. తుకులుకులు, వంకరల వ్యాధిసోకిన స్త్రీ ఎప్పుడూ నవ్వుతున్నట్లే కనిపిస్తుంటుంది కాబట్టి దీన్ని "నవ్వుతూ చావు" వ్యాధి అంటున్నారు.

ఎరువుల సప్లయి అసంతృప్తికరం

పంపిణీ బాధ్యత కూడా సహకార సంస్థలనుండి పంచాయతీ విస్తరణోద్యోగులకు అప్పగింత

హైదరాబాదు, ఆగస్టు 2

రాష్ట్ర వ్యవసాయశాఖా మంత్రి శ్రీ జలరామిరెడ్డి రాష్ట్రములో ఎరువులకొరతనుగూర్చి శాసన సభలో తెలియజేస్తూ ఈ సంవత్సరమునకు 6 లక్షల టన్నుల ఎరువులు మనకు కావలెనని రాష్ట్రప్రభుత్వారు వేసి పంపిన అంచనను కేంద్ర ప్రభుత్వము ఆమోదించిందని వెల్లడిచేశారు.

శ్రీయుతులు ఎం. లక్ష్మణస్వామి, యస్. మోహనరావు ప్రశ్నలకు శాసనసభలో జవాబిస్తూ జరుగుతున్న సంవత్సరంలో మూడేసి మాసాలకు గాను 8 లక్షల టన్నుల ఎరువులు సప్లయికావలెనని రాష్ట్రము సూచించినప్పటికీ గత జూలై 27 వ తేదీ వరకు 82000 టన్నుల ఎరువులు మాత్రము సప్లయి అయినట్లు ఆయన వివరించారు. పొటాషే మరి ఒకలక్ష టన్నుల ఎరువులైనను పంపగలిగితే రాష్ట్రంలోని ఉత్పత్తి బాగా దెబ్బతినగలదని కేంద్రమునకు విన్నవించామని కూడా మంత్రి వ్యక్తపరిచారు.

ప్రస్తుత ప్రణాళికా కాలంలో ఎరువుల సప్లయి చాల అసంతృప్తికరంగా ఉన్నదని కూడా మంత్రి అన్నారు ఈ ప్రణాళికాకాలపు మొదటి నాల్గుసంవత్సరములలో ఎరువుల సప్లయి క్రమముగా 2.34 లక్షల టన్నులు, 3.67 లక్షల టన్నులు, 4.12 లక్షల టన్నులు, 3.52లక్షల టన్నులు మాత్రమేనని వర్తమానసంవత్సరంలో 6లక్షల టన్నుల ఎరువులైనను సప్లయి కానిచో రాష్ట్రము ఆహారధాన్యముల కొరతను పూర్తిచేయజాలదని కూడా ఆయన చెప్పారు.

ఢిల్లీలో కేంద్రప్రభుత్వముపారితో రాష్ట్రముఖ్యమంత్రి తమేకు ఈ సమస్యపై చర్చలు జరిపియుందురని దీని వలన లాభించవచ్చునని కూడా ఆయన అన్నారు రైతులకు ఎరువుల పంపిణీ బాధ్యతలు సహకారస సంఘ సంస్థలవారి నుండి తొలగించి పంచాయతీ విస్తరణ ఉద్యోగులకివ్వబడునని ఈ విధముగా చేయుటవలన ఎరువులసరఫరాలో బ్లాక్ మార్కెట్‌కు అవకాశముండదని ఇక మీదట సహకారసంఘ సంస్థవారు ఎరువులను నిల్వచేయగలరేగాని అమ్మకము చేయుటకు వీలుండదని మంత్రి శ్రీ జలరామిరెడ్డి వ్యక్తపరిచారు.

ఉద్యోగకల్పనలో వైఫల్యం

అంచనాల ప్రకారము నాగార్జున సాగర్ ప్రాజెక్టు పని ప్రారంభం కాకపోవడం వల్ల మూడో ప్రణాళికలో 10.79 లక్షల అదనపు ఉద్యోగాలను సమకూర్చాలనే అంచనాను ప్రభుత్వం పరిపూర్తి చేయలేకపోయిందని న్యాయశాఖమంత్రి శ్రీ పి.వి. నర్సింహారావు నేడు శాసనసభలో వెల్లడించారు.

ముఖ్యమంత్రి తరపున శ్రీ పి.వి. నర్సింహారావు, శ్రీ వేమయ్యకు సమాధానం ఇస్తూ తృతీయ ప్రణాళికలో మొదటి నాలుగుసంవత్సరాలలో 6.15 లక్షల ఉద్యోగాలు మాత్రమే సమకూర్చబడినాయని ప్రణాళికా సంఘం జరిపిన సర్వేలో వెల్లడయినదని చెప్పారు.

తృతీయ ప్రణాళికలో నాగార్జున సాగర్ ఆయకట్టు పూర్తి అయివుంటే 9 లక్షల ఎకరాల భూమి సాగుబడి అయివుండేదని తత్ఫలితంగా మూడు లక్షల అదనపుఉద్యోగాలు సమకూర్చగలిగివుండేవారమని అయితే నిర్మాణం అనుకొన్న తీరుగా పూర్తి కానందుకు ఆ అంచనాను చేరుకోలేకపోయామని మంత్రి వివరించారు.

వ్యవసాయరంగము మిరహాయించి పరిశ్రమ రంగంతో పాటు ఇతర రంగాలు సంతృప్తికరంగానే పనిచేస్తున్నాయని మంత్రి చెప్పారు.

బొంబాయిలో తిలక్ వర్ధంతి ఉత్సవాలు

బొంబాయి, ఆగస్టు 2

లోకమాన్యతిలక్ వలుబరి బదవ వర్ధంతి ఉత్సవసందర్భంలో, నిన్న నగరంలోని వివిధరాజకీయపార్టీలు, సాంఘిక సేవాసంస్థలు, విద్యాసంస్థలు ఇతర సంస్థలుఊరేగింపులు, సభలు జరిపాయి.

తెల్లవారుఝామునే పిల్లలు ఊరేగింపులుగా వెళ్ళి తిలక్ విగ్రహానికి పూలమాలలు వేయటం ప్రారంభించారు. వీరిప్పుడే రాజకీయపార్టీలు, వివిధసాంఘిక సేవాసంస్థలవారూ, వెళి పూలమాలలువేశారు.

చౌపాటీలోని తిలక్‌సమాధివద్ద పెద్ద బహిరంగసభ జరిగింది.

బహిరంగసభలో బొంబాయిరాష్ట్ర శాసనసమండలి అధ్యక్షులు శ్రీ వి. యస్. పగే ఉపన్యసించారు. తిలక్ యొక్క నిశితమైన ఆలోచనాశక్తిని నిర్భయంగా స్వయాభిప్రాయాన్ని ప్రకటించగలశక్తిని అందరూ అలవరచుకోవాలని శ్రీ పగే అన్నారు. లోకమాన్యుని గుణగణాలను కీర్తించటంవల్ల ప్రయోజనంలేదని కొన్ని విషయాలలోనయినా ఆయన ఆదర్శాలను మనం పాటించటం అవసరమని వీరు హెచ్చరించారు.

మద్రాసు రాష్ట్రంలో 105 మంది కమ్యూనిస్టుల అరెస్టు

మద్రాసు, ఆగస్టు 2

కమ్యూనిస్టు డిటెన్యూలన్ని విడుదల చేయాలని ప్రదర్శనలు, ఊరేగింపులకు ఆతివాదవర్గం పూనుకొంటున్నందున ప్రభుత్వం జారీచేసిన 15 దినాల నిషేధాజ్ఞల్ని నేడు ఉల్లంఘించినందున 105మంది కమ్యూనిస్టుల్ని నిన్న-నేడు మద్రాసురాష్ట్రంలో అరెస్టు చేశారు నిషేధాజ్ఞలు జూలై 27నుండి అమల్లో ఉన్నాయి.

ఈ నిషేధాజ్ఞలపై నేడు మద్రాసు శాసన సభలో డి.ఎం.కె కమ్యూనిస్టు ప్రతిపక్షులు తెచ్చిన రెండు వాయిదా తీర్మానాలు తోసివుచ్చబడ్డాయి.

నాగరాష్ట్ర పరిస్థితి చాలా బాగుపడిందట

డార్జిలింగ్, ఆగస్టు 2

కిందటేడు సెప్టెంబరు 6నుండి అసుల్లో జరిగిన కాల్పుల విరమణ ఒప్పందము ప్రకారం తరాంత నాగరాష్ట్రములో పరిస్థితులు చాలా బాగుపడినట్లు నాగరాష్ట్రముఖ్యమంత్రి పీలూ ఆవో నేడు విలేఖరుల గోష్ఠిలో తెలిపారు. అప్పటి నుండి ఒక్క కుపాకి కాల్పు కూడా జరుగలేదనీ ప్రజలు స్వేచ్ఛగా తిరుగాడుతున్నారనీ ఈ పరాంతక కొనసాగితే నాగరాష్ట్ర ప్రగతి సాధింపబడగలదనీ ఆయన అన్నారు.

ప్రధానితో శ్రీ నందా-సుబ్రహ్మణ్యంల సంప్రదింపులు

కొత్తఢిల్లీ, ఆగస్టు 2

యుగోస్లావియా యాత్ర ముగించుక వచ్చిన భారతప్రధాని శ్రీ లాల్ బహదూర్ శాస్త్రిని హోంశాఖా మంత్రి శ్రీ నందా నిన్న కలుసుకుని చర్చలు జరిపారు.

ఆహారశాఖా మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం కూడా ప్రధానిని కలుసుకున్నారు. ప్రధాని ఆహారవిధాన నిర్ధారణ కమిటీలో పనిచేయటానికి ముందుకూడా శ్రీ సుబ్రహ్మణ్యం వారినికలుసుకునిసంప్రదింపులుజరిపారు.

మొత్తం 101 కోట్లకు 14 రాష్ట్రాల ఋణం

ఆంధ్రప్రదేశ్‌చే 9 కోట్లసేకరణ: 5న్నరశాతం వడ్డీతో 1977 లో తిరిగి చెల్లింపు

బొంబాయి, ఆగస్టు 2

పధ్నాలుగు రాష్ట్ర ప్రభుత్వాలు మొత్తం 101 కోట్ల రూపాయల మేరకు ప్రజలనుండి ఋణం సేకరించనున్నట్లు నేడు భారత రిజర్వుబ్యాంకు ప్రకటించింది. 5న్నర శాతం వడ్డీతోడనే ఈ ఋణాలు ఆగస్టు 23నుండి 28 వరకు స్వీకరించబడుతాయి. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 9 కో ఋణ సేకరణ కావిస్తుంది.

ఈ ఋణాలు 12 సంవత్సరాల తర్వాత 1977 ఆగస్టు 28 న తిరిగి చెల్లించబడుతాయి. వడ్డీమొత్తం ప్రతి యేడూ రెండుసార్లు-ఫిబ్రవరి 28 న, ఆగస్టు28న-చెల్లిస్తారు. ఈవడ్డీమొత్తాల మీద ఆదాయం పన్ను నిబంధనలు వర్తిస్తాయి.

అన్నిరాష్ట్రాలకన్న పెద్ద మొత్తం-15కోట్లు-మహారాష్ట్ర ప్రభుత్వం ఋణ సేకరణ కావిస్తుంది. తరువాత స్థానం మద్రాసురాష్ట్రానిది-14కోట్లు. ఉత్తర ప్రదేశ్ 10కోట్లు ఋణం సేకరిస్తుంది అన్ని రాష్ట్రాలకన్న తక్కువ ఋణం. 8కోట్లు-అస్సాం ప్రభుత్వం సైకోంటుంది. కేరళ, బిహార్‌లు నాల్గుకోట్లు చొప్పున గుజరాత్ 7 కోట్లు, మధ్యప్రదేశ్, మైసూరు, పంజాబ్, రాజస్థాన్‌లు 6 కోట్ల చొప్పున, పశ్చిమ బెంగాల్ 7 కోట్లు ఋణాలు సేకరించగలవు.

ఈ ఋణాలు మూడో ప్రణాళికలోని అభివృద్ధిపథకాలకుగాను వెచ్చింపబడుతాయి. మహారాష్ట్ర గుజరాత్ ప్రభుత్వాలఇస్యూ ధరమొత్తం నూటికి నూరు రూపాయలు. ఆంధ్రప్రదేశ్ ఋణం ఇస్యూధర రు. 99. మద్రాసు, యు పి, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాలు ఇస్యూ ధర రేటు రు. 99-50లు. మిగిలిన రాష్ట్రాలుఇస్యూ ధర రు 99

ఋణాలు ఇవ్వదలిచేవారు ధన రూపంలో లేదా చెక్కుల రూపంలో కూడా ఇవ్వవచ్చు.

మూడో ప్రణాళిక కింద వర్తమాన సంవత్సరంలో మొత్తం 100.88 కోట్ల వ్యయాన్ని ఆంధ్రప్రదేశ్ ఉద్దేశించింది. 1965 మార్చి 31నాటికి ఆంధ్రప్రదేశ్ ఋణపరిస్థితి మొత్తం రు.850 కోట్లు, పటా ఈఋణాలాకై జరిగే వ్యయం 18.96 కోట్లు ఉన్నది

వివిధ సంస్థలకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము ఇచ్చిన గ్యారంటీలకు సంబంధించి 1965 జనవరి 1 నాటికి ఉన్న గ్యారంటీ మొత్తం పరిస్థితి 49.69 కోట్లు, స్థానిక సంస్థలకు వ్యవసాయదారులకు తదితరులకు రాష్ట్రం ఇచ్చిన ఋణాల మొత్తం మార్చి 31 నాటికి రు. 92.61కోట్లు ఉంది.

అనుకున్న మేరకు మించి దనం చేకూరేట్లయితే ఆ అదనపు ధనాన్ని మరే ఇతర రాష్ట్ర ఋణాలకైనా అమకట్టేందుకు విరాళ దాతలు అనుమతించేవిధాన్నీఈసారిఇవ్వబడుతున్నది.

కిందటేడు 13 రాష్ట్రాలు కలిసి 107 కోట్లదాకా ఋణం సేకరించాయి, మామూలుగా 4.75 శాతం ఉండే వడ్డీరేటు ఈసారి 5న్నరకు పెంచడం మరో విశేషం. ఆంధ్రప్రదేశ్ కిందటేడు 12 కోట్లు సేకరించి ఉంది.

సమితులు పేర్కొన్నవారికి రు.లక్ష దాకా పి.డబ్ల్యు.డి. పనులివ్వవచ్చునని శ్రీ ఎ.సి.

హైదరాబాదు, ఆగస్టు 2

పెద్దలు లేకుండా, ధరావతులు లేకుండా సమితులు పేర్కొన్నవారికి లక్షరూపాయల విలువవరకూ పబ్లిక్ వర్క్సు శాఖ పనుల్ని ఇవ్వవచ్చునని నేడు శాసనమండలి ప్రశ్నోత్తరాలసమయంలో పబ్లిక్ వర్క్సు మంత్రి శ్రీ ఎ.సి. సుబ్బారెడ్డి చెప్పారు. అయితే ఈపద్ధతి తమకు నష్టదాయకమని పిడబ్ల్యు.డి. కంట్రాక్టర్లు ప్రభుత్వానికి ఆక్షేపణ తెలిపారట. ఈ పద్ధతి అమలును గురించి ప్రభుత్వము ఇంకా పరిశీలిస్తున్నదని శ్రీ ఎ.సి. అన్నారు. మరో ప్రశ్నకు ఆయన జవాబిస్తూ ఆప్పటికి 44800 నేత్రపు బావులకు విద్యుచ్ఛక్తి కనెక్షనులు ఇవ్వబడ్డాయనీ వాల్గో ప్రణాళికలో ఏడాదికి 24 వేల బావులు చొప్పున కనెక్షనులు ఇవ్వాలని ఉద్దేశించబడిందనీ వివరించారు.

నెల్లూరుజిల్లా కోవరేటివ్ మార్కెటింగ్ సొసైటీగురించి కొన్ని పత్రికల్లో వచ్చిన బ్లాక్‌మార్కెటింగ్ ఆరోపణలు నిరూపితం కాలేదుగాని ఫెర్టిలైజర్లపంపిణీ మున్నగువాటిలో నిబంధనల్ని అతిక్రమించినట్లున్నదని ఒక ప్రశ్నకు శాసన మండలిలో వ్యవసాయ మంత్రి శ్రీ జలరామిరెడ్డి తెలియజేశారు.

రెండు కోత్తరూట్లు

రవాణా మంత్రి శ్రీ వి.వి. గురుమూర్తి ఇంకో ప్రశ్నకు జవాబిస్తూ శ్రీకూర్మం నుండి అన్నవరానికి పూరీ నుండి శ్రీకూర్మం మీదుగా విశాఖపట్నానికి ఎక్స్‌ప్రెస్ బస్‌రూట్లు మంజూరయ్యాయని చెప్పారు.

గవర్నర్ ప్రసంగంపై చర్చ

ఈసాయంత్రం శాసనమండలిలో గవర్నర్ ప్రసంగంపై జరిగిన నాల్గో దినంచర్చలో 15మంది పాల్గొన్నారు. శ్రీ వి.వి. రాఘవాచారి ఎన్.జి.ఓల సమస్యల్ని సానుభూతితో పరిశీలించాలన్నారు. జూబేదాబేగం విద్యాశాఖ సంస్కరణను జలపరిశీలించారు.

మాజీమంత్రి శ్రీ ఎం. వరసింగరావు ప్రసంగిస్తూ మూడు పంచవర్ష ప్రణాళికలు గడిచినా ఆహార, విద్యా, ఆరోగ్య వసతుల సమస్యలు తీరనేలేదన్న భావం ప్రజలుతున్నదనీ కాగా తక్షణ సమస్యలపట్ల పధశాల్లో ప్రాధాన్యం ఇవ్వాలనీ కోరారు.

శ్రీ మానిక్‌రావు హైదరాబాదు జిల్లాలోని కిరాణాలూకాలు నిర్లక్ష్యపరుపబడుతున్నాయనీ కలెక్టరు నగరానికే ప్రాధాన్యమిస్తుంటారనీ కాగా కాలూకాలలోనం మరో కలెక్టరును వేస్తే బాగుంటుందనీ సూచించారు. శ్రీ మతి దోణంరాజులక్ష్మీబాయమ్మ దేవాలయ నిధుల్ని వినియోగించైనా సంస్కృతాన్ని వ్యాప్తికి తేవాలని కోరారు.

శ్రీ ఎస్. మాలకొండారెడ్డి ముఖ్యమంత్రి పాధించిన విజయాన్ని ప్రశంసించారు. ప్రభుత్వ మద్యనిషేధ విధానం విఫలమైందంటూ హైదరాబాదులో కన్న గుంటూరులో ఫ్లాస్ విస్కీ సీసా చవుకగా దొరుకుతుందని ఉదాహరించారు. మద్యనిషేధం తొలగిస్తే 22కోట్లు ఆదాయం ఉంటుందన్నారు. నాగార్జునసాగర్ ను కేంద్రం చేపట్టాలని శ్రీ వీరభద్రరావుకోరారు. చర్చ రేపు సాయంత్రం కొనసాగుతుంది.

11న పి. సి. సి. సమావేశం

హైదరాబాద్, ఆగస్టు 2

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు కమిటీ కార్యవర్గం, జనరల్ బాడీల సంయుక్త సమావేశం ఆగస్టు 11న గాంధీభవనలో ఉదయం, సాయంత్రము జరుగుతుందని పి. సి. సి. అధ్యక్షుడు శ్రీ తిమ్మారెడ్డి నేడు వెల్లడించారు. శ్రీ సంజీవరెడ్డి, శ్రీ బ్రహ్మానందరెడ్డి హాజరవుతారట.

ఆమరునాడు జిల్లా పరిషత్తు అధ్యక్షులు, జిల్లా కాంగ్రెసు సంఘాల అధ్యక్ష కార్యదర్శుల సమావేశం జరుగుతుంది. రానున్న మున్సిపల్ ఎన్నికలపట్ల పార్టీ విధానము, రాష్ట్రాల్లో ప్రణాళిక, సంస్థాగత ఎన్నికల వ్యవహారాలు చర్చకువస్తాయి.

బ్రాహ్మణ ఎల్లమల పంచాయతీ నిధుల దుర్వినియోగం

భువనగిరి, ఆగస్టు 2

బ్రాహ్మణ ఎల్లమల సర్పంచ్ పంచాయతీ డబ్బు రు 675-82లు అక్రమ వినియోగం తేలాడన్న తరోపణపై చిట్యాల సబ్ ఇన్‌స్పెక్టరు గౌసుర్రహమాన్ ఆతన్ని అరెస్టుచేసి నల్గొండ మునిసిపల్ మాజిస్ట్రేటువద్ద హాజరుపరిచాడు. ఆతనిని రిమాండులో పెట్టి భువనగిరి డి. యస్. పి. వెంకటరత్నం నాయుడు తమ ఆధ్వర్యమున విచారణ జరిగిస్తున్నారు.

ఉత్పత్తిని హెచ్చించడానికి వేలిరకం వరి, గోధుమ

న్యూఢిల్లీ, ఆగస్టు 2

నాలుగవ ప్రణాళికా కాలములో ఆహారధాన్యాల సాలీనా ఉత్పత్తిని 25 మిలియన్‌టన్నులకు పెంచాలన్న లక్ష్యాన్ని అందుకోడానికై కేంద్ర ఆహార వ్యవసాయ మంత్రాంగం మేలరకం గోధుమ, వరి, విత్తనాలు మరియు ఎరువులకు ఎక్కువ ప్రాధాన్యాన్ని ఇవ్వగలదని తెలుస్తున్నది.

ఇప్పుడు వరిధాన్యం ఎకరానికి8వేల పౌండ్ల నుండి 4 వేల పౌండ్లే పండుతున్నది. దీనిని 8 వేల పౌండ్ల నుండి 86 వందల పౌండ్లకు పెంచాలనీ ఇదే విధముగా గోధుమ ఎకరానికి 80 నుండి 105 మణుగులకు పెంచాలని కేంద్ర ఆహార వ్యవసాయ మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం పత్రికా ప్రతినిధులకు తెలిపారు.

మెక్సికో నుండి రెండు నుండి 8 వందల టన్నుల మేలిరకం గోధుమ విత్తనాలు తెప్పించబడుతున్నది. నాలుగవ ప్రణాళికాంతం వరకు కొత్త రకం వరి 14 మిలియన్ ఎకరాలలోను కొత్త రకం గోధుమ 10 నుండి 11 మిలియన్ ఎకరాలలోను పండించబడగలదు.

ఆర్మూరులో కళాశాల స్థాపన

నిధుల సేకరణకు కృషి

హైదరాబాదు, ఆగస్టు 2

నిజామాబాదు జిల్లాలో ఆర్మూరు వద్ద ఒక కళాశాలను స్థాపించు నిమిత్తమై నిధులను సేకరించుటకు ఆర్మూరు పంచాయతీ సమితి ప్లాకు అధ్యక్షుడు శ్రీ కె. శ్రీధరరెడ్డి అధ్యక్షతన జరిగిన కళాశాల సంఘపు సమావేశములో తీర్మానించడమైంది. ఈ సంఘము కళాశాలకు నిధులను పోగుచేయుటకు ఒక రాఫిల్‌ను ఏర్పాటు చేయవలెనని ఇదికాక ప్రజలవద్దకూడా విరాళములు వసూలు చేయవలెనని తీర్మానించింది.

వియత్‌నాం ప్రాంతంలో పెద్ద యెత్తున యుద్ధం

తప్పక పోవచ్చని చైనా సర్వసైన్యాధ్యక్షుని భావన

హాంకాంగ్, ఆగస్టు 2

ఉత్తర వియత్‌నాంమీద, ఆళరుకు చైనా సరిహద్దులకు అతి సమీపంలో కూడా బాంబులు వేయటాన్నిచూస్తే, హిందీయ యుద్ధం పెద్దయెత్తున జరగట తప్పదేమోననిపిస్తున్నదని చైనా సర్వసైన్యాధిపతి జనరల్ లో-జుఖయాంగ్ అన్నారు.

సైనిక దినోత్సవాల సందర్భంలో జరిగిన ఒక ఉత్సవ సందర్భంలో ప్రసంగిస్తూ, వీరి విషయాన్ని తెప్పినట్లు పీకింగ్ రేడియో ప్రసారంచేసింది.

అమెరికా సామ్రాజ్యవాదులు చైనాను బలవంతంగానమరాంగణంలోనికి లాగితే, చివరివరకూ పోరాడటానికి చైనా ప్రజా సైన్యం సిద్ధంగా ఉందని వీరు హెచ్చరించారు.

జనరల్ లో, చైనా ఉపప్రధాని, ఉపరక్షణ శాఖా మంత్రి "మేము ఇంకా ఎక్కువ అమెరికా సైన్యాలు రావాలని కోరుతాం. కారణం? యుద్ధ జనకానికి మూలమైన దానిని సర్వనాశనం చేసే అవకాశం మాకు లభిస్తుంది గనుకనే" అని వీరన్నారు.

వర్షాభావంవల్ల రాయలసీమకు కరువు ప్రమాదం

శాసన సభలో పలువురు సభ్యుల భయాందోళనల ప్రకటన

హైదరాబాదు, ఆగస్టు 2

గవర్నర్ ప్రసంగానికి అభినందనలు తెలిపే తీర్మానంపై నేడు జరిగిన చర్చలో, పలువురు సభ్యులు, వర్షాభావంవల్ల రాయలసీమలో కరువు ప్రమాదం తప్పదన్న భయాందోళనలను వ్యక్తంచేశారు.

సమయస్ఫూర్తి, విచక్షణలేని మంత్రులుచేసే ప్రకటనలే, దొంగ మార్కెట్టుకు, సరుకుల దొంగ దాపరికానికి కారణమని, నేడు శాసనసభలో ప్రసంగిస్తూ కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ కె.యల్.యన్. చౌదరి అన్నారు.

నాగార్జునసాగర్ నిర్మాణ బాధ్యతను కేంద్ర ప్రభుత్వం స్వీకరించుటకు నిరాకరిస్తే, రాష్ట్రము-జిల్లావర్గం కాకినామాని వ్యాఖ్యలతో, వ్యక్తంకత సభ్యులు డాక్టర్ వి. బి. యల్. నారాయణ సూచించారు. అతివాద కమ్యూనిస్టు నాయకుడు శ్రీ తుమ్మల నాగయ్య మాట్లాడుతూ, ప్రభుత్వం చిక్కుల్లో పడవద్దని కోరుతూ, మరొక మారు వారికి ఆ శక్తి లేకపోతే, అవసరమున్నదృష్ట్యా వారికి కొంటెపని విడనాడి చేయటం ఉచితమని వీరు సూచించారు.

మరొక కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ పూలసుబ్బయ్య ప్రసంగిస్తూ భూస్వాములు, వ్యాపారులు పరుకును దాచాయటము ప్రభుత్వం అవసర్వ పద్ధతులను అవలంబించుటకు ఆహార కొరతకు, అధికధరలకూ కారణమన్నారు.

పాలనాయంత్రాన్ని మార్చవలసిన అవసరం ఎంతైనా ఉన్నదన్నారు కాంగ్రెసుసభ్యులు శ్రీ యల్. లక్ష్మణదాసు. ప్రభుత్వోద్యోగుల స్థ

ప్రకటన

1956 వ సంవత్సరము భారత కంపెనీల చట్టం 26 వ సెక్షన్‌కు అనుగుణముగా ఇందుమూలమున తెలియజేయునది ఏమనగా ఈ దిగువ నుదహరించిన అసోసియేషను పేరు.

శ్రీ గౌరిశంకర్ ఖాది అండ్ విలేజి ఇండస్ట్రీస్ అసోసియేషన్, 4-3-201 కంద స్వామి బాగ్, సుల్తాన్‌బజార్ హైదరాబాద్ చీఫ్ ప్రమోటర్: శ్రీ డి. వెంకటేశం.

పేరు చివర "లిమిటెడ్" లేక "ప్రయివేట్ లిమిటెడ్" అని లేకుండా పరిమిత బాధ్యతలతో రిజిస్ట్రేషన్ మరియు లైసెన్సు కొరకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి దరఖాస్తు పెట్టుకొనబడినది. యీ కంపెనీ యొక్క ప్రధానలక్ష్యాలు క్రింద యివ్వబడినవి.

ఆర్థికరంగములో అందరికి సమాన అవకాశాలు కల్గించే లక్ష్యముతో సోషలిస్టు తరహా సమాజాన్ని ఖాదీ గ్రామీణ పరిశ్రమల ప్రచారము మరియు సర్వోదయ సిద్ధాంతాల ప్రచారం ద్వారా సాధించుట. పైన చెప్పబడిన అసోసియేషను యొక్క మెమొరాండం మరియు ఆర్టికల్స్ ఆఫ్ అసోసియేషన్ పైన యివ్వబడిన చిరునామా వద్ద చూడవచ్చును.

దరఖాస్తుపట్ల ఆక్షేపణలు గల వ్యక్తులు, సంస్థలు, కంపెనీలు లేక కార్పొరేషన్స్ తమ ఆక్షేపణలు ఈ ప్రకటన ప్రచురించబడిన తేదినుండి 30 రోజులలోగా డిప్యూటీ సెక్రటరీ, గవర్నమెంట్ ఇండస్ట్రీస్ డిపార్టుమెంటు, ఆంధ్రప్రదేశ్, హైదరాబాద్ వారికి తెలియజేయవచ్చును.

పెండ్లికన్న ముందు

పెండ్లి తరువాత సైనమీ కెట్టికారణము వల్ల సైన స్త్రీ పురుష సంబంధము లైన గుప్త రోగములు వచ్చిన యెడల 42 సం॥ లు అనుభవమును, పరిశోధనమును పొందిన డా॥ దౌహాన్ (GOVT REGD) గారిని సంప్రదించిన క్రొత్త యవ్వనమును, పుష్టిని పొందగలరు. మీ కెట్టి సంకోచము అవసరము లేదు. ఔషధములతో పాటు విద్యుత్ యంత్రములతో గూడ చికిత్సజరుపబడును. చికిత్స విషయములు రహస్యముగా నుంచబడును. సంప్రదించు వేళలు: ఉదయం గం॥ 9 నుండి రాత్రి 9

కుల్దీప్ మెడికల్ హాల్

(1947 స్థాపితము) నాంపల్లి, పబ్లిక్ గార్డెన్ రోడ్, హైదరాబాద్.

మేలైన కళ్ళజోళ్ళు

డాక్టర్ల నిర్ణయం ప్రకారం అత్యంతశ్రద్ధతో

అందమైన ఫ్రేములతో కళ్ళజోళ్ళు

సరసమైన ధరలకు తయారుచేయబడును

హార్డీ అండ్ కంపెని

124 మహాత్మాగాంధీరోడ్, సికింద్రాబాద్ ఫోన్ : 78116

వియత్‌నాం సమస్య పరిష్కారానికి ఆరు దేశాల యత్నం

ఐక్యరాజ్యసమితి, ఆగస్టు 2

వియత్‌నాంసమస్య శాంతియుత పరిష్కారము సాధ్యమవుతుందేమోనని సమాలోచనలు జరుపుటకు భద్రతా సమితిలోని ఆరు శాశ్వత నిత్యదేశాలు ప్రయత్నిస్తున్నాయి. భద్రతాసమితిలో ఈ విషయాన్ని చర్చించితే, మంచికంటే చెడు అధికంగా జరుగుతుందా అని ఈ దేశాలు సంకోచిస్తున్నాయి.

వియత్‌నాం సమస్యను భద్రతా సమితిలో చర్చించటం ఉచితమని మలేసియా-జోర్డాన్ దేశాలు లోగడసూచించాయి కాని, అమెరికాగాని-సోవియట్ యూనియన్‌గాని ఈసూచనను ఆహ్వానించలేదు.

అమెరికా అధ్యక్షులుమాత్రము ఇప్పుడు ఇట్టిచర్యకు మార్గం సుగమం చేశారు. ఐక్యరాజ్యసమితికృషికి చేయగలిగినంత సహాయం తాము చేస్తామన్నారు. సమస్యను సమరాంగణం నుండి సంప్రదింపులవేదికు తీసుకరమ్మని ఐక్యరాజ్యసమితి ప్రధానకార్యదర్శిని అధ్యక్షులు కోరారు.

కాని సోవియట్ ఇకమీదట ఎట్టి చర్యలు తీసుకొనేది తెలియరావటంలేదు.

చాంద్ర విశ్వావసు సం॥
శ్రావణ శుద్ధ సప్తమి రా 11-16
చిత్త మ 1-55
రాహు 7-39 మొ: 9-17 వరకు
శాలివాహన శకము: 12-5-1887
3-8-1965 మంగళవారము

గోలకొండపత్రిక

ఫోన్ నెం. 35280

8 ఆగస్టు 1965 మంగళవారం

ప్రధాని శ్రీ శాస్త్రి యుగోస్లేవియా పర్యటన

—o—

ప్రధానమంత్రి శ్రీ లాల్ బహద్దుర్ శాస్త్రి యుగోస్లేవియాలో నాలుగు రోజుల పర్యటన పూర్తిచేసిన తరువాత ఢిల్లీ చేరుకున్నారు.

అధ్యక్షుడు మార్షల్ టిటో ఆహ్వానమును అంగీకరించి యుగోస్లేవియాను సందర్శించిన భారత ప్రధాన మంత్రికి యుగోస్లేవియా ప్రజల నుండి, ప్రభుత్వము నుండి ఘనమైన స్వాగతము లభించినది. యుగోస్లేవియాలో ప్రధాన మంత్రి శ్రీ లాల్ బహద్దుర్ శాస్త్రికి లభించిన ఘన స్వాగతము, ఆదరాభిమానాల వలన భారత ప్రజలపట్ల యుగోస్లేవియా ప్రజలకున్న స్నేహభావము యెంత గాఢమైనదో స్పష్టమగుచున్నది. భారత దేశము అనుసరించుచున్న శాంతియుత విధానాలు, వలసపాలన క్రింద నలిగి పోయిన కోటానుకోట్ల ప్రపంచ ప్రజల విముక్తికొరకు, పీడిత ప్రజల స్వేచ్ఛా స్వాతంత్ర్యాలకొరకు, జాగృతికొరకు స్వర్గీయ జవహర్‌లాల్ నెహ్రూ నాయకత్వాన భారతదేశము నిర్వహించిన మహత్తర పాత్ర యుగోస్లేవియా ప్రజల హృదయాలమీద చెరుగని ముద్రవేసినదని చెప్పవలెను. ప్రపంచ శాంతికొరకు భారత దేశము నిర్వహించుచున్న ప్రముఖమైన పాత్రమీద గాఢమైన విశ్వాసము ఉండుటచేతనే కమ్యూనిస్టు చైనా దురాక్రమణ విధానాలను ఖండించడములో యుగోస్లేవియా యెంత మాత్రము గూడ వెనుకముందు లాడడము లేదు.

యుగోస్లేవియాలో గడిపిన నాలుగు రోజులలోను అత్యధికమైన సమయాన్ని యుగోస్లేవియా నాయకులతో సంప్రదింపులు, చర్చలు జరుపడానికే శ్రీ శాస్త్రి వినియోగించినారు. యుగోస్లేవియాలోని బ్రియోనిలో ప్రధాన మంత్రి శ్రీ శాస్త్రి, మార్షల్ టిటోల మధ్య దీర్ఘమైన సంభాషణలు జరిగినవి. ఈ సంభాషణలలో మన ఉభయదేశాలకు సంబంధించిన విషయాలేగాక ప్రస్తుతము శాంతిప్రియులందరిని కలతపెట్టుచున్న అంతర్జాతీయ సమస్యలు అన్నియు ప్రాధాన్యము వహించినవని ప్రధాన మంత్రి శ్రీ లాల్ బహద్దుర్ శాస్త్రి, అధ్యక్షుడు మార్షల్ టిటో తమ చర్చల అనంతరము వెలువరించిన సంయుక్త ప్రకటన వలన విశదమగుచున్నది. ప్రపంచ పరిస్థితి చాలక్లిష్టముగా నున్నదని, ప్రపంచ మారణహోమానికి దారితీసెడి సమస్యలు ఉత్పన్నమైనవని ప్రధాన మంత్రి శ్రీ శాస్త్రి, మార్షల్ టిటోల తమ సంయుక్త ప్రకటనలో అభిప్రాయపడినారు. శాంతియుత సహజీవనము, అలీన విధానము మాత్రమే ప్రపంచ యుద్ధమును నివారించడానికి మార్గాంతరములని మన రెండు దేశాల నాయకులుచేసిన ఉద్ఘాటనను అన్ని దేశాల నాయకులు గుర్తించవలసియుండును.

అంతర్జాతీయ సమస్యలను బలప్రదర్శనలద్వారాగాక శాంతియుత పద్ధతులవలన మాత్రమే పరిష్కరించుకొనవలెనని కైరో అలీనరాజ్యాల మహాసభ యిటీవలచేసిన నిర్ణయాన్ని శ్రీశాస్త్రి, మార్షల్ టిటో పునరుద్ఘాటించినారు; అయితే ఆయా దేశాల సార్వభౌమాధికారానికి, సరిహద్దుల సమగ్రతకు, స్వాతంత్ర్యానికి, అన్ని దేశాల మధ్య ఉండవలసిన సమానతకు గూడ శ్రీ శాస్త్రి, మార్షల్ టిటో ప్రాముఖ్యత నీయడము సంతోషకరమైనసంగతి. కమ్యూనిస్టు చైనావంటి యుద్ధోన్మాద దేశాలవిధానాలలో సామ్రాజ్యవాదము, వలసవిధానము నూతనమైన రూపాలనుధరించి విజృంభించు చుండుటవలననే నిజానికి యీరోజు ప్రపంచము క్లిష్టమైన పరిస్థితిని యెదుర్కొనుచున్నది. ఆర్థిక రాజకీయ తదితర మార్గాలలో కొన్ని దేశాలు యితర దేశాల అంతరంగిక వ్యవహారాలలో జోక్యము కలిగించుకొనడానికి, ఆ దేశాలమీద పెత్తనము చేయడానికి జరుపుచున్న ప్రయత్నాలను శ్రీ శాస్త్రి, మార్షల్ టిటోలు ఖండించినారు; యిది మిక్కిలి సమంజసముగా నున్నది. అణ్వస్త్రాలను నిషేధించడము, జనీవా చర్చల్ద్వారా సంపూర్ణమైన నిరాయుధీకరణను సాధించడము, వియత్‌నామ్ యుద్ధజ్వాలలను చలార్చడము, ఐక్యరాజ్య సమితిని పటిష్టము చేయడము మొదలగు అన్ని అంశాలలోను మన రెండుదేశాలమధ్యయేకీభావము ప్రస్ఫుటమైనది. శ్రీ శాస్త్రి పర్యటనవలన ఉభయ దేశాల మైత్రీ బంధము మరింత దృఢమైనదనుటలో యెంతమాత్రము సందేహములేదు. అనతికాలములోనే భారత-యుగోస్లేవియా దేశాలమధ్య సాంకేతిక సహకారము, వ్యాపారవాణిజ్యాలు అత్యధికముగా విస్తృతము కాగలవని; మన రెండు దేశాల స్నేహసంబంధాలు, సమష్టి కృషి ప్రపంచ శాంతికి దోహదము కాగలవని ఆశించుచున్నాము.

—....

కరీంనగరంజిల్లాలో కిరసనాయిలు కొరత

ప్రజల ఇబ్బందులు

(గోలకొండపత్రిక విలేఖరి)

కరీంనగరం, ఆగస్టు 2

కరీంనగరజిల్లాలో కిరసనాయిల్ దొరకనందున ప్రజలు చాలా యిబ్బందులుపాలు గావలసి వచ్చుచున్నది. ముఖ్యముగా గ్రామీణ ప్రజలు అయిల్ ఇంజనులు నడుపుకొనువారు కొంతకాలమునుండి మోటిలాయిల్ డీజలాయిలు కొరతవల్ల కిరసనాయిల్‌తోనే నడుపుకొనడం జరుగుచుండెడిది. ప్రస్తుతం కిరసనాయిలు బజారులో లభించుట లేనందున ఒక పెద్దచిక్కుసమస్యగాతయారయింది. పల్లెటూళ్ళలో పట్టణాలలో బ్లాకుమార్కెటులో కిరసనాయిలు 76 నయాపైసలకు సేరు చొప్పున విక్రయించబడుచున్నది. మరి కొన్నిచోట్లలో 90 పైసలు ఒకరూపాయకు సేరుచొప్పునకూడా విక్రయించబడుచుండుట కానవస్తున్నది. సమయముతోలాభముపొందజూచునల్ల బజారు వర్తకులపై కఠినచర్య గైకొని కిరసనాయిల్ దీపములకు, వ్యవసాయఅవసరాలకు సప్లయిచేయుట ప్రభుత్వ తక్షణకర్తవ్యమైయున్నది. ఎంతయో ప్రయాసపై అయిల్ ఇంజనులుగల రైతులకు జారమునకొక 4 గ్యాలనుల కిరసనాయిల్ కరీంనగరం జాలూకాలో లభించుచుండుట రైతులకనిన అవసరములు తీరటంలేదని రైతులు బాధపడుచున్నారు. స్థానిక ప్రభుత్వాధికారులు ప్రత్యేకశ్రద్ధతో కిరసనాయిల్ కనీసఅవసరములు తీరునట్లు కృషిచేసి సక్రమమైన పంపిణీ జరుగునట్లు చూడవలసియున్నది.

రిఫరెండం అసాంఘిక శక్తుల నినాదం

కాశ్మీర్ ముఖ్యమంత్రి సాదిక్ స్పష్టీకరణ

హైదరాబాద్, ఆగస్టు 2

జమ్మూ-కాశ్మీరు ముఖ్యమంత్రి బి. యం. సాదిక్ కాశ్మీరు భవితవ్య నిర్ధారణకు ప్రజాభిప్రాయ సేకరణ పద్ధతి అమలపరించాలనడం సూత్రప్రాయంగా కపటముతో కూడుకున్నదనీ ప్రజల్లో అలజడి రేకెత్తించడమే దాని ఉద్దేశమని తెలియజేశారు. రిఫరెండం డిమాండు అసాంఘిక శక్తుల నినాదమని ఆయన అన్నాడు.

గత గురువారంనాడు లండన్ "ఇండియన్ నిల్లి" కి ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో సాదిక్ ఈ అభిప్రాయాలు వెల్లడించి కాశ్మీర్ ప్రజా నిర్ణయం ఎన్నికలద్వారా ఎన్నడో తేలిపోయిందన్నాడు. ఇప్పుడు జరుగవలసినది ఇతర రాష్ట్రాలవలె కాశ్మీర్ కూడా భారత దేశాంతర్భాగంగా మరింతబలపడడమేనని సాదిక్ అన్నాడు.

షేక్ బుల్లాను విడుదలచేయడం చక్కటి రాజనీతిఅనికూడా ఆయన సమర్థించాడు. షేక్ ఆలోచనలు, ఉద్దేశాలు ప్రజలకు వెల్లడికాకుండా చేసినంతవరకు అతనికి లాభమే కలిగినదన్నాడు.

అబ్దుల్లా నిజస్వరూపాన్ని అతనిపక్షకులవల్ల గ్రహించగలిగినతర్వాత ప్రజలపై అతనికిగల పట్టు క్రమేణీ సడలిందనీ ఇక గత్యంతరంలేక మతవిద్వేషాలు రెచ్చగొట్టేదశకు వచ్చాడనీ కాగా అతని నిర్బంధముకూడా సమర్థనీయమేననీ సాదిక్ అన్నాడు.

శ్రీనగర్‌లో నిషేధాజ్ఞల్ని ఉల్లంఘించినందున నిన్న 5 గురు అరెస్టయ్యారు. ఈచట్టోల్లంఘనోద్యమంక్రింద ఇప్పటికి నిర్బంధింపబడినవారిసంఖ్య 80 కి పెరిగింది.

....—

కార్గిల్‌లో శ్రీ చ్యవన్

భారత జవానులకు అభినందనలు

కార్గిల్, ఆగస్టు 2

భారత రక్షణ మంత్రి శ్రీ వై. బి. చ్యవన్ నిన్న శ్రీనగర్‌కు 204 కిలోమీటర్ల దూరానగల కార్గిల్ సైనిక కేంద్రానికి వచ్చి ఈమధ్య పాకిస్తాన్‌కు గట్టిగా బుద్ధిచెప్పిన భారత సైనికుల్ని ప్రత్యేకించి అభినందించారు. కార్గిల్ రంగములో భారత జవాన్ల విజయానికి దేశమంతా హర్షపులకితమైందని ఆయనచెప్పాడు. సైన్యంపట్ల ప్రజా విశ్వాసం ఇనుమడించిందనీ ప్రభుత్వం తరపున ప్రజలతరపున అభినందనలు తెలుపడానికే తాను వచ్చాననీ శ్రీ చ్యవన్ పేర్కొన్నారు.

శ్రీ యస్. బి. చ్యవన్ ఆగస్టావరాలలో మూడుదినాల పర్యటనపై నిన్న శ్రీనగర్ చేరారు. వచ్చినవెంటనే ఆయన అక్కడి మిలటరీ అనుపత్రిని సందర్శించారు.

—....

విశాఖపట్నంలో వనమహోత్సవం

విశాఖపట్నం, ఆగస్టు 2

విశాఖపట్నంలో ఈనెల 8వ తేదీన ఉదయం పదిగంటలకు మేరీస్ వాట్స్ హైస్కూల్ ఆవరణలో హైదరాబాదు జిల్లాపరిషద్ చెయిర్మెన్ శ్రీ మామిడి భోజిరెడ్డిగారిచే "వనమహోత్సవ" ప్రారంభోత్సవం జరుపబడినది.

ఈ సందర్భములో జరిగిన బహిరంగ సభలో శ్రీ మామిడి భోజిరెడ్డిగారు మాట్లాడుచు చెట్ల మొక్కలను నాటుట చాల సులభము, కాని దానియొక్క రక్షణ ఎంతయినా ముఖ్యమని అన్నారు. చెట్లను బాగా పెంచాలన్నారు.

ఈ సమారంభంయొక్క ప్రారంభోత్సవం రెవరెండు దేవదాసుజాకబ్ జిల్లా సూపరింటెండెంటుగారి ప్రార్థనతో ప్రారంభమయినది. ఈసందర్భమున మిషన్ హైస్కూలు పాఠశాల బాలుర కల్చరల్ కార్యక్రమాలు చూపింపబడినవి.

తుదకు మిస్. అడా. లుకా విన్సిపాల్ హైస్కూలుగారి కృతజ్ఞతలతో సమావేశం ముగించబడినది.

ఈ సమారంభములో శ్రీయుతులు ముద్ద వీరమల్లప్ప వైస్ చెయిర్మెన్ జిల్లాపరిషద్ సి. విశ్వనాథం సర్పంచు విశాఖపట్నం, హెచ్. నరసయ్య చెయిర్మెన్ అగ్రికల్చరల్ మార్కెట్ కమిటి మరియు తదితరులు పాల్గొన్నారు.

ఘానాలో టెలివిజన్ సర్వీసు

అధ్యక్షుడు డా॥ నుక్రుమా ప్రారంభోత్సవం

అక్రా, ఆగస్టు 2

ఘానా అధ్యక్షుడు డా॥ క్వామేను క్రుమా నిన్న ఘానాలో తొలి టెలివిజన్ సర్వీసును ప్రారంభించాడు. బ్రిటిష్ మార్కొనీ కంపెనీ ఈ టెలివిజన్ సర్వీసును 3న్నర లక్షల పౌండ్ల స్టెర్లింగ్ ఖర్చుతో ఏర్పాటుచేసింది. ఇదే సందర్భంగా ఘానా రేడియో సర్వీసు ప్రపంచ దేశాలన్నింటికీ విరివించేట్లు విస్తరించ బడింది.

టెలిఫోన్ ద్వారా రంగుల ఫొటో

న్యూఢిల్లీ, ఆగస్టు 2

టెలిఫోన్ తీగల ద్వారా రంగుల ఫొటోలను ప్రసారం చేసే సాధనాలను, లెనిన్‌గ్రాడ్ సంస్థవారు తయారు చేశారు. ఈ సాధనాల ద్వారా లెనిన్‌గ్రాడ్, మాస్కో నగరాల మధ్య రంగుల ఫొటో ప్రసారాలు అప్పుడే కొనసాగింపబడుతున్నాయి. ఈ పద్ధతి ద్వారా ప్రసారమయ్యే ఫొటోలు మామూలు పత్రికలలో ముద్రింపబడే రంగుల ఫొటోలకు యోతమాత్రం తీసిపోవు

....—

జోగిపేటలో కిరసనాయిలు కొరత

70 పైసలకు లీటరుచొప్పున విక్రయం

(గోలకొండ పత్రిక విలేఖరి)

జోగిపేట, ఆగస్టు 2

జోగిపేట పట్టణములో కిరసనాయిల్ ప్రజలకు లభించనందున అక్కడి ఆర్థిక ఇబ్బందులకు గురిఅవుచున్నారు. స్థానిక వ్యాపారస్తులు ఇండియన్ అయిల్ కంపెనికి డబ్బుకట్టి నప్పటికయినా ఇట్టి కంపెనీవారు మాలుసరఫరా చేయనందున మరికొందరు వ్యాపారస్తులు బ్లాకులో 70 పైసలకులీటరుప్రకారము విక్రయము చేయుచు అసహకారాలు గడిస్తున్నారు అసలే కిరసనాయిల్ లభించక బాధపడుచున్న ప్రజలు కమతికమలో చాటు మార్గంగా తీసుకొని పోవుచున్నారు.

శాసన చెవినే ప్రభుత్వము ఈసమస్యను పరిష్కారముచేయనిచో పాలకవర్గము అప్రతిష్ఠ పాలగునని మేము కోరుచున్నాము.

ఆర్థికశాఖమంత్రి మద్రాసు పర్యటన

అర్థిక, పరిశ్రమల శాఖామంత్రి డా. ఎం. చెన్నారెడ్డి, ఆగస్టు 8వ తేదీన హైదరాబాదునుండి విమానములో మద్రాసుకు బయలుదేరివెళ్ళి తిరిగి ఆగస్టు 10వ తేదీన రాజధాని చేరుకుంటారు.

.....

హోనాయి కోరినంతనే యుద్ధరంగములో ప్రవేశించటానికి చైనా సైన్యాల సంసిద్ధత

పారిస్, ఆగస్టు 2

చైనాప్రజాసైన్యం యుద్ధానికి సిద్ధముగా ఉన్నదని, ఉత్తరవియత్‌నాం కోరినవెంటనే యుద్ధరంగంలో ప్రవేశిస్తుందని, విదేశీనాలోని చైనా రాయబారకార్యాలయానికి చెందిన సైనికసలహాదారుచెప్పినట్లు నవచైనా వార్తాసంస్థ ప్రకటించింది.

చైనా సైన్యప్రారంభపు 38 వ వార్షికోత్సవంలో ప్రసంగిస్తూ, ఈ సైనికనిపుణుడు, చైనా సరిహద్దుల వరకూ అమెరికా సామ్రాజ్యవాదులు యుద్ధాన్ని విస్తరింపచేస్తున్నారనినర్వసన్నద్ధంగా ఉన్న చైనా సైన్యాలు, సేనాధిపతులు సరిణామాలను అవపత్తులయి పరిశీలిస్తున్నారని వియత్‌నాం ప్రజలు కోరినవెంటనే వారితో కలసియుద్ధరంగంలో దిగటానికి సిద్ధముగా ఉన్నారని వివరించారు.

....—

ఫాస్ఫరిక్ ఆసిడ్ తయారుచేసే యంత్రం

లండన్, ఆగస్టు 2

ఫాస్ఫరిక్ ఆసిడ్‌ను తయారుచేసే యంత్రాన్ని సప్లయి చేయవలసినదిగా ప్రొఫెసర్‌లోని సి. ఆర్. డబ్ల్యు. వాకర్స్‌లిమిటెడ్‌ను లండాయిచేరువలోని అంబర్‌నాథ్‌లోని ఆల్ బ్రిటిష్ మొరార్జీ, పండిట్ లిమిటెడ్ కోరనది. బ్రిటన్, అమెరికాలలో కాక ఇతర దేశాలలో ఇట్టియంత్రాలలో యిదే మొదటిదవుతుంది.

యంత్రం నిర్మాణం బ్రిటిష్ ఇంజనీర్లపర్యవేక్షణలో ఇండియాలోజరుగుతుంది. వచ్చేసంవత్సరం అక్టోబరులో పని ప్రారంభించుతుంది యీ కర్మాగారం.

....—

క్రీడలలో ఉపయోగించే సరంజామా ప్రదర్శన

లండను, ఆగస్టు2

అంతర్జాతీయ క్రీడోత్సవం, క్రీడలలో ఉపయోగించే సరంజామా ప్రదర్శన లండను జాతీయ క్రీడా మండలి కేంద్రం క్రిస్టల్ పాలెస్‌లో ఆగస్టు10 నుంచి 21వరకూ జరుగుతుంది. భారత దేశంలో తయారైన క్రీడా సరంజామాను-టెన్నిస్ రాకెట్లూ, హాకీ కర్రలూ ఫుట్ బాల్స్ వంటి వాటినికూడా యీ ప్రదర్శనలో చూపిస్తారు.

బ్రిటనులో ఇట్టి ప్రదర్శనలలో యిదేపెద్దది వివిధ పరికరాలను చూడడం మాత్రమే కాక ఉపయోగించే వీలుకూడా ఉంటుంది ప్రదర్శనలో.

క్రీడోత్సవంలో 10దేశాల సముఖ క్రీడాకారులు పాల్గొంటారు. పెద్ద పోటీలు 27 జరుగుతవి.

రు.5 చొప్పున కొన్న బ్యాలెట్ పెట్టెలు 63 పైసలకు అమ్మకం

రాష్ట్ర శాసనసభలో సభ్యుల విమర్శ

హైదరాబాదు, ఆగస్టు 2

జనరల్ ఎన్నికలకయి అల్విన్ స్టీల్ కంపెనినుండి రాష్ట్ర ప్రభుత్వం కొని ఉపయోగించిన బ్యాలెట్ పెట్టెలు ఎస్. హెచ్. కె. అండ్ ఇండస్ట్రీస్ అను సంస్థకు పెట్టెఒక్కంటికి 63 పైసల చొప్పున (హైదరాబాద్ నిజాం-హైదరాబాద్ జంటనగరాలలో) యితర పట్టణాలలో 61 పైస పెట్టెచొప్పున 1938లో విక్రయింప బడినవని 1951లో ప్రభుత్వం వీనిని పెట్టెఒక్కంటికి రు. 5-19 చొప్పున కొన్నదని సెంట్రల్ స్టోర్సు పర్చేజీశాఖ చెండర్ల ద్వారా వీనిని విక్రయించినదని నేడు శాసన సభలో ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ తెలిపారు.

ఈ పెట్టెల నిర్మాణములో లోపం ఉన్నందున అవి తరువాత ఎన్నికలకు ఉపయోగించుటకు వీలు కానందున అమ్మాల్సి వచ్చినదని మంత్రి వివరించారు.

ఈబ్యాలెట్ పెట్టె లోపభూయిష్ఠముగా ఉంటే ప్రభుత్వం వానిని మూడు ఎన్నికలదు యెట్లా ఉపయోగించినది ఈమూడు ఎన్నికలలోగూడా ఈ పెట్టెలు దుర్వినియోగం చేయబడినటుల కనుగొన బడినదా? అన్న ప్రశ్నకు మూడు ఎన్నికలు జరిగిన తరువాతనే ఆ పెట్టెల నిర్మాణములో లోపం ఉన్నటుల తెలుసుకొనబడినదని వీనిలో ఏవయినా దుర్వినియోగం చేయబడినదీ లేనిదీ తమకు తెలియదన్నారు.

ఇవి ఒక్కొక్కటి అయిదు రూపాయలకన్నా యెక్కువధర పెట్టికొని రూపాయకన్నా తక్కువకు అమ్మబడినవనగా విక్రయానికి అవసరమైన విధానం అనుసరించ బడినదని యెక్కువ మొత్తం ఇవ్వచూపిన చెండరు (రు. 124000)కు యిని విక్రయింప బడినవన్నారు మంత్రి. ఇవి మూడు ఎన్నికలందు అనగా 12 సంవత్సరాలు వాడబడినవని కావున అమ్మినధర కొద్దిగా అని తలచాల్సిన పనిలేదన్నారు.

ఈ సమయములో ప్రతిపక్ష నాయకుడు శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు వీనిని చెత్త బుట్టలవలె వాడినా యెక్కువధర గట్టేవన్నారు. శ్రీ చెన్నారెడ్డి విశ్వనాథం ఈపెట్టెల ఇనుప రద్దీక్రింద అమ్మినా యెక్కువ డబ్బు వచ్చేధని ఇనుము త్వరగా తెడిపోయే వస్తువుకాదని అన్నారు.

గృహ పరిశ్రమలకు ఆధునిక సామగ్రి

తయారీ కేంద్రం యేర్పాటు

హైదరాబాదు ఆగస్టు 2

గృహపరిశ్రమలు, చిన్నతరహా పరిశ్రమలకయి మెరిరకం పరికరములను, ఆధునిక పద్ధతులలో తయారు చేయుటకు విజయవాడవద్ద ఒక పరిశోధన కేంద్రము ఏర్పరచ బడింది.

ఈ క్రింద నుదాహరింపబడు పరికరములను తయారు చేయుటలో యీ కేంద్రమువద్ద పరిశోధనలు జరుగుతున్నాయి. యాంత్రీకరణ మానెగానుగ, కొబ్బరిపీచు శాళ్ళు పేనే యంత్రము, దూదిపకు యంత్రము, నీటిలోతడవని పాలిష్ చేయు బ్రష్‌లు.

వియత్‌నాం సమస్యా పరిష్కారానికి పెకింగ్ హానోయ్‌ల షరతులు

తెలుసుకొన ప్రయత్నించమని నాజర్‌కు-టిటో శాస్త్రి సూచన

కైరో ఆగస్టు 2

వియతనాం సమస్యా పరిష్కారానికి చైనా ఉత్తర వియత్‌నాంల షరతులేమిటో తెలుసుకొన్నుని అధ్యక్షులు నాజర్‌ను భారతప్రధాని శ్రీ లాల్ బహదూరు శాస్త్రి యుగోస్లావియా అధ్యక్షులు టిటో కోరినట్లు అధికార వర్గాలకు సన్నిహితంగా ఉండే పత్రిక "అల్ అహ్రం" వెల్లడించింది.

ఉభయదేశాల నాయకులు యుగోస్లావియాలో సంప్రదింపులు జరిపిన సందర్భంలో ఈ విషయం నిర్ణయించబడినట్లు ఈ పత్రిక కథనం,

స్వదేశానికి వెళుతూ భారతప్రధాని కైరోలో కొద్దిసేపు ఆగారు. ఆ సమయంలో ఐక్య అరబ్ రిపబ్లికు ఉపాధ్యక్షులు హుసేన్ మహమ్మదు ఫౌజీ విమానాశ్రయంలో శ్రీ శాస్త్రిని కలుసు కొన్నపుడు శ్రీ శాస్త్రి ఈ విషయం ఉపాధ్యక్షునితో చెప్పినట్లు ఈ పత్రిక వెల్లడించింది.

ఇదే విషయాన్ని టిటో కూడా లేఖా రూపంలో నాజరుకు తెలియజేయనున్నారని తెలుస్తున్నది.

తమను పాశ్చాత్యమిత్ర దేశాలు అపార్థం చేసుకొంటున్నాయట

రేడియో సంభాషణంలో పాకిస్తాన్ అధ్యక్షుని వివరణ

రావల్‌పిండి, ఆగస్టు 2

ఆసియా ఆఫ్రికాల యెడల పాకిస్తాన్ అనుసరిస్తున్న విధానాలను, కొన్ని పాశ్చాత్య మిత్ర దేశాలు ఒక్కొక్కరుడు అపార్థం చేసుకోవటం చాల విచారకరమని, పాకిస్తాన్ అధ్యక్షుడు అయూబ్ ఖాన్ అన్నారు.

ప్రతివారమూ రేడియోలో ప్రసంగించటం అధ్యక్షుని ఆచారం ఇలాగే వారు ఆగస్టు ఒకటవ తేదీన రేడియోలో ప్రసంగిస్తూ, వారివిషయాన్నిచెప్పారు.

దేశస్వాతంత్ర్యం, సర్వసమానత్వాలాన్ని దృష్టిలో పెట్టుకొని, తమ విదేశాంగ విధానాన్ని రూపొందించుకుంటామని వారు అన్నారు.

లోగడ అనుకొన్న ప్రకారం, మమ్ముల్ని సంప్రదించకుండా, అమెరికా భారతదేశానికి ఆయుధాల పంపటము ప్రారంభించటంతో, ఉభయ దేశాల సంబంధాలు కొంత దెబ్బతిన్నాయి. దీనితర్వాత, పెద్ద ఎత్తునఆయుధాలు సప్లయి చేయటానికి భారతదేశంతోద్విపక్షాధిక ఒప్పందాన్ని అమెరికాకుదుర్చుకొన్నది; ఆయుధాలను ధారావాహికంగా భారత దేశానికి పంపుతున్నది అని పాకిస్తాన్ అధ్యక్షులు అన్నారు.

—

భూటాన్ రాజు హత్యా ప్రయత్నంలో పన్నెండు మంది అరెస్టు

మరికొన్ని వివరాల ప్రకటన

గాంగ్‌టక్, ఆగస్టు 2

భూటాన్ రాజు జిగ్మిదోర్జి వాంగ్చుకు పై జరిగిన హత్యాప్రయత్నం సందర్భంలో సుమారు పన్నెండు మందిని అరెస్టు చేసినట్లు అధికార సమాచారం వల్ల తెలియవస్తున్నది,

రాజుపై జరిగిన హత్యాప్రయత్నపు మరికొన్ని వివరాలు తెలియ వస్తున్నాయి. దేవాలయం ప్రక్కనే నిర్మించబడిన గుడారంలో రాజు పేకాడుతున్నారు. రాత్రి తొమ్మిది గంటల సమయంలో స్నానాదిక కృత్యాలకు ఏర్పరచిన మరొక గుడారంలో నికెళ్లారు. ఏదో చప్పుడు వినిపించి, అనుమానించి రాజు బయటకు తొంగి చూచారు. అపుడు నేరస్తులు రాజుపై తుపాకీ కాల్పులు జరిపి, కొన్ని గ్రెనేడులు కూడా వారు విసిరారు. వెంటనే వారు నేలమీద పడుకొనటంవల్ల, తూటాల తప్పుకొన నీలయింది.

సిక్కింరాజు గోంగ్యాల్, హత్యాప్రయత్నంనుండి క్షేమంగా బయటపడినందుకు తమ సంతసాన్ని వెలిబుచ్చుతూ, భూటాన్ రాజుకు సందేశము పంపారు.

అపూర్వమైన యంత్ర పరికరం

మాస్కో ఆగస్టు,2

(నోవోస్తి) మాస్కో సమీపంలో వున్న కొలోమ్నె భారీ యంత్ర నిర్మాణ కర్మాగారంలో ఒక బ్రహ్మాండమైన యంత్ర పరికరం తయారు చేయబడింది దాని బాలూకు ప్లేటుమీద 10 మోటారు కార్లు నిలబడవచ్చు. అది టర్నింగు లోరింగు డ్రిల్లింగు మిల్లింగు పనులు చేస్తుంది. ఆ టర్నర్ పుడేల్ల భూమికి 12 మీటర్ల ఎత్తున వుంటుంది.

—

అమెరికన్ కాన్సులేటును ధ్వంసంచేయాలని విఫల ప్రయోగం

సింగపూర్, ఆగస్టు 2

సింగపూరులోని అమెరికను కాన్సులేటు కార్యాలయాన్ని బాంబువేసి ధ్వంసముచేయాలని జరిగిన ఒక ప్రయత్నం విఫలమైంది. 20 నిమిషాలు ముందుగానే అబాంబును తొలగించి వేశారు, ఈబాంబును ఎవరో సైకిలుకు గల సంచిలో ఉంచి సైకిలుతో పాటు కదిలి వేళ్లారు.

—

పాలెం వెంకటేశ్వర కాలేజి

మహబూబునగర్, ఆగస్టు 2

ఈమధ్య జాలూకా నాగరుకర్నూలుకు దెబ్బతిన పాలెం వెంకటేశ్వర కాలేజివిద్యార్థులకొరకు మధ్యాహ్న భోజనం ఎన్నికలు జరిగినవి.

అధ్యక్షులు. బి. గోపాల్ రావు కార్యదర్శి, సయ్యద్ ఫఖురుద్దీన్ సహాయకార్యదర్శి, సోమసుందర్ శర్మ.

లేఖాస్త్రం

నాదేఅలీబేగ్ చావునీలో కలరా వ్యాప్తి

ఆర్యా!

నాదేఅలీబేగ్ చావునీలో గత వారం రోజుల నుండి కలరా వ్యాధి వ్యాప్తి చెందుచున్నట్లు కొన్ని

3 రోజులు మాత్రమే

ఎస్. బి. ఫిలిమ్స్ వారి:

ఏక్ సాల్ పహిలే

దర్శకత్వం:
ధరంకుమార్.

సంగీతం:
సి. అర్జున్.

రాయల్ - హైదరాబాద్
ఆటలు: 9-30, 6-30, 9-30
-ధనలక్ష్మి పిక్చర్స్ రిలీజ్.

నేడే చూడండి

షీష్‌మహల్
అమీర్‌పేట్
రామేశ్వర్ మీర్జాలగూడ
ఆటలు: 6-00, 9-30
-ఈస్టిండియా రిలీజ్

సరస్సు అడుగున సుందర భవనం

హేగ్, ఆగస్టు 2

హేగ్ నగరానికి దిగువ భాగాన వున్న "బి నల్ స్టర్" సరస్సునుచూచి ఆ నగరం ఎప్పుడూ వుప్పొంగిపోయి గర్విస్తూవుంటుంది. 66 అడుగుల లోతున వుండే ఐదు అతస్తుల భూగర్భ స్టేషన్ ఒకదానిని దీనికి అడుగున నిర్మించాలన్నది రాజా వార్త. జన్ ఫస్ స్టేగ్ నుంచి హేగ్‌కు వెళ్ళే రైలు రోడ్డు మార్గాలన్నీ ఆ స్టేషన్ మీదుగా మళ్ళిస్తారు ప్రయాణికులు హేగ్‌లోని షాపింగ్ వీధులన్నీ చూచుకొంటూ వెళ్ళటానికి అనువుగా యీ కొత్త ఏర్పాట్లను చేస్తున్నారు. భారీ ఎత్తున ప్రణాళికా కార్యక్రమం కొనసాగుతున్న దీనిని 1971 నాటికి పూర్తి కాగలదని అంచనా.

(యు పి ఎస్.)

నేటి రాత్రి

చందమామ ఫిలిమ్స్:

దొంగల్లో దొర

నిర్మాణం: డి. ఎల్. నారాయణ

సంగీతం: ఎస్. రాజేశ్వరావు

తా॥ వాగేశ్వరరావు, జమున, కీ. శే ఆర్. వాగేశ్వరరావు, గుమ్మడి. రేలంగి, ఇ. వి. సరోజ హైలైట్.

అలంకార్
సికింద్రాబాద్
ఆటలు: 2-30, 6-00, 9-30
నవయుగ—

అంజలి-సికింద్రాబాద్
ప్రతిరోజు ఉ॥ 10-30కు
ప్రత్యేక ఆట:
తెమిసీన్:
రాజ్‌తిలక్ (హిందీ)
తా: జెమినీగణేశన్,
వైజయంతిమాల, ప్రాణ్.
రేట్లు: 40, 80 పైసలు,
రు. 1-20, రు. 1-60.

భారతీయ శాసనబద్ధ పాలన వ్యవస్థ

అమెరికన్ న్యాయ శాస్త్రవేత్త ప్రశంస

మద్రాసు, ఆగస్టు 2

ఇండియాలో పర్యటిస్తున్న అమెరికన్ న్యాయ శాస్త్ర పండితుడు డా॥ జేమ్స్ సి. మిల్లర్, చట్టబద్ధమైన పరిపాలనకు, ప్రజా సామ్య పద్ధతుల ద్వారా సాంఘిక సంస్కరణలు సాధించటానికి భారతీయ న్యాయశాస్త్ర కోవిదులు దీక్షతో సాగిస్తున్న కృషిని శ్లాఘించారు.

పదివారాల పాటు ఉపన్యాసాలిస్తూ ఇండియాలో పర్యటిస్తున్న డాక్టర్ మిల్లర్ అంతర్జాతీయ న్యాయ శాస్త్ర నిపుణులు, అంతర్జాతీయసంబంధాలలో నడవడులను గురించి ప్రత్యేకముగా కృషి చేసిన వ్యక్తి. జూలై 29 నుండి 81 వరకు మద్రాసులో ఉన్న మిల్లర్ ఆగస్టు 1-4 తేదీలలో వాల్తేరు, ఆగస్టు 4-8 తేదీలలో హైదరాబాద్ సందర్శిస్తారు.

మారుతున్న సాంఘిక పరిస్థితులకు అనుగుణంగా చట్టాన్ని నిర్వచించాలనే భారతీయుల అభిప్రాయంతో అమెరికా సంపూర్ణంగా ఏకీభవిస్తున్నదని డా॥ మిల్లర్ ఒక ఇంటర్వ్యూలో చెప్పారు. "శాసనం జడమైనదనీ, మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా దాన్ని నిర్వచించటం తగదనే పాతఅభిప్రాయాన్ని అమెరికా కూడా వదలిపెట్టి 50 సంవత్సరాలకు పైగా ఐదంటూ మిల్లర్ 1954 లో అమెరికా సుప్రీమ్‌కోర్టు పాఠశాలలో జాతి విచక్షణ చెల్లదని ఇచ్చిన తీర్పును ఉదాహరించారు.

ఇండియాలో కూడా శాసనాలవిషయంలో నూతన దృక్పథం కనుపిస్తున్నట్లు డాక్టర్ మిల్లర్ చెప్పారు. శాసనాన్ని ఎల్లప్పుడూ తు. చ. తప్పకుండా, యథాతథంగా యాంత్రికంగా అమలు జరిపే రోజులు కావని. తత్ఫలితంగా న్యాయశాస్త్ర పఠనములో కూడా మార్పు వచ్చింది. న్యాయశాస్త్ర విద్యార్థులు నేడు కేవలం శాసన గ్రంథాలను మాత్రమే పఠించక కోర్టులలో జరిగే తీర్పులను కూడా జాగ్రత్తగా పరిశీలిస్తున్నారు.

ఇతర రంగాలలో వలెనే న్యాయశాస్త్ర రంగంలో కూడా ఇండియా - అమెరికాల మధ్య పోలికలు ఉన్నాయని మిల్లర్ అన్నారు. వాక్‌స్వాతంత్ర్యం, పత్రికా స్వాతంత్ర్యం, పభా స్వాతంత్ర్యం, మత స్వాతంత్ర్యం వంటి రాజ్యాంగ హామీలు ఇండియా, అమెరికాలలో ఒకే విధమైనవి. ఈ రెండు దేశాలూ బ్రిటన్ నుంచి సంపాదించుకొన్న శాసనాలు దృష్ట్యా న్యాయశాస్త్ర విషయాలలో కూడా ఈపోలిక కనపడుతుంది అని ఆయన అన్నారు.

విచారణ బొందే హక్కు (అత్యవసర కేసుల విషయంలో తప్ప సరియైన విచారణ లేకుండా ఎవరినీ జైలుకు పంపరాదు) అపీలు చేసుకొనే హక్కు, లాయరును పెట్టుకొనే హక్కు - అవసరమైతే ప్రభుత్వ ఖర్చుతో వైనా - వంటివి ఉభయదేశాల న్యాయ వ్యవస్థలలోనూ ఉన్నాయి.

....—

కార్యాలయం మార్పు

హైదరాబాదు, ఆగస్టు 2

హైదరాబాదు ముకర్రం జాహీ రోడ్ లోని గాంధీ భవన్ రోడ్ ఎదుట ఇప్పుడున్న యీ క్రింది కార్యాలయాలు హైదరాబాదు-4, ఖైరతాబాదులోని 6-2-12 నంబరుగల 'సులిస్తాన్' ఆవరణలోని మార్బుబడి నేటినుండి అక్కడ పనిచేస్తాయి

ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ కార్యాలయము, రిజిస్ట్రేషన్ ఆఫ్ ఫర్మ్స్ కార్యాలయము, రిజిస్ట్రార్ జనరల్ ఆఫ్ బర్త్స్, డెత్స్ అండ్ మ్యారేజెస్ కార్యాలయం, వాన్ పేడింగ్ కంపెనీస్ రిజిస్ట్రార్ కార్యాలయం, ఆఫీస్ ఆఫ్ది రిజిస్ట్రార్ ఆఫ్ సొసైటీస్ అండ్ జనరల్ స్టాంప్ ఆఫీసు.

....—

అమెరికా విమాన స్థావరం దానాంగ్ రోడ్డు-రైలు మార్గాల బంద్

వియత్‌కాంగ్ గెరిల్లాలచర్య

సైగాన్, ఆగస్టు 2

వియత్‌నాంలోని పెద్ద అమెరికా విమానస్థావరమైన దానాంగ్‌కు వెళ్ళే రోడ్డు-రైలుమార్గాలను వియత్‌కాంగ్ దళాలు విచ్ఛిన్నము చేశాయి. అమెరికా నావిక దళము దానిరక్షణను స్వీకరించినతర్వాత, ఇలా రాకపోకల మార్గాలు స్థగించటం ఇదే ప్రథమమని అమెరికా మిలటరీ అధికారి ఒకరు చెప్పారు.

ఈ రైలు-రోడ్డుమార్గాల వెంబడి కావలి కాస్తున్న దళాలతో గెరిల్లాలు రాత్రంతా పోరాడి, చివరకు తెల్లవారు జామున వాటిని పేల్చివేశారు.

సైగాన్ నగరంచుట్టూ తమ పట్టిని క్రమంగా ఎక్కువచేస్తున్న గెరిల్లాలు నిన్నరాత్రికూడా శాల్పులు జరిపారు. రెండురాష్ట్రాల రాజధానుల మీద, ఒకజిల్లా కేంద్రంమీద వీరు దాడిచేశారు.

ప్రకృతిచికిత్స: వార్నా కేంద్రము

న్యూఢిల్లీ, ఆగస్టు 2

మట్టి (బురద)తో రోగాలు నివారించడములజ్లేరియన్‌లకు అవాదినుండి తెలుసును. జ్లేరియాలో ముఖ్యంగా 'బ్లాక్ సీ' (నల్ల సముద్రము) తీరము పొడవునా చికిత్స నిమిత్తము బురద మట్టిని వాడేవారు అని చెప్పడానికి వలసిన ఆధారాలు పురాతన వస్తుశాఖ వారి త్రవ్వకాలలో లభించాయి. మొదట రోమన్‌లకు, వారిమండి బైజాంటియన్‌లకూ చికిత్సా విధానం అందినట్లు, అలా అలా జ్లేరియన్‌లకు వచ్చినట్లు సంప్రదాయము చెబుతుంది.

చికిత్సా గుణముగల బురదమట్టి ప్రాంతాలు పద్దెనిమిదింటిని జ్లేరియాలో కనుగొన్నారు. ఈ ప్రాంతాల పరిణామం వివిధకారణాల ఆధారంగా సాగింది. మైలై "బాల్జా" బాక్ లీమన్ బ్లాక్ బాల్జా పొమోరిస్ ఉప్పు చేరు, రొపొటోమోవది దగ్గర, బాల్టిక్, వెర్నాల దగ్గరవున్న సరస్సులు-ఇవి బురదమట్టి స్నానకేంద్రాలలో బాగా ప్రసిద్ధి చెందినవి.

జ్లేరియన్ వైద్యచికిత్సా విధానములో చికిత్సా గుణంగల బురద మట్టికి ప్రశస్తమైన స్థానమున్నది. ఖనిజజలము, సముద్రజలము, బురద మట్టి-ఈమూడు అంశములు గల చికిత్సా విధానము చాల మేలైనది.

సుప్రసిద్ధ బ్లాక్ సీతీర నిలయమయిన వార్నా-అన్ని చికిత్సా కేంద్రాలకన్న పెద్దది కండరములయొక్క నరములయొక్క రహస్యాంగ ములయొక్క వ్యాధులనివారణకు వార్నా సరస్సు మట్టినీ, వేడిచేసిన సముద్రము నీటినీ వాడుతారు. పొమోరియా అన్న చోటబురదలో సెల్ఫియం, మేంగనీసు లవణాలున్నాయి. ఇది కీళ్ళవాతపు నొప్పినీ, రహస్యాంగము యొక్క వ్యాధులనూ ఇతర రోగాలనూ తొలగిస్తుంది. దేశ విదేశాల నుండి వచ్చేరోగుల వ్యాధుల విచారణ కని పొమోరియ అధునాతన సాధనాలతో ఒక బురదమట్టి చికిత్సాలయాన్ని నిర్మిస్తున్నారు. ఉపవాడి మండలవ్యాధులు, చెన్నెముకజబ్బులు, పిల్లల పెద్దల ఇతర రోగాలు-వాటికి బాల్టిక్ "బాల్జా" వద్ద చికిత్సచేస్తారు. ఇందుకని అక్కడ ఒక అనువ్రణినీ బానిటోరియంమ కట్టారు. పోలియో (శాలపక్షవాతం)వచ్చిన పిల్లలకుచికిత్స మోమిన్ ప్రొహోర్ బానిటోరియములో లభిస్తుంది. ఇక్కడ రోగనివారకమైన బురదమట్టిని వాడుతారు. సోఫియావద్ద ఓవ్చా కౌపెల్‌లోనూ, బాల్టిక్ కార్లోవోవంటి ఇతర ప్రదేశాలలోనూ ఈ బురదమట్టి స్నానాలు చేయిస్తారు.

బంగీలు కట్టడానికి కొత్తరకం కాగితం

న్యూఢిల్లీ, ఆగస్టు 2

బంగీలు కట్టడానికి ఉపయోగపడే కొత్తరకం కాగితాన్ని బ్రిటన్‌లో ఒక సంస్థ తయారు చేసినది. ఈ కాగితాన్ని చుట్టే ఇనుమూ, తదితర లోహపు వస్తువులకు ఎంత కాలమైనా తుప్పుపట్టదు. రసాయనం పైన పూసిన కాగితం కాదిది. రసాయనం కలిసిన కాగితమిది కనుక తుప్పు పట్టదు. వస్తువుకడిగా ఉన్నా కాగితం దానికి అతుక్కొనదు. ఎగుమతి చేయవలసిన వస్తువులను బంగీలు కట్టడానికి బాగా ఉపయోగపడుతుంది.

కలుపు మొక్కల్ని చంపే మందులుచల్లడానికి యంత్రాలు

మాస్కో, ఆగస్టు 2

కలుపు మొక్కలనుచంపే రసాయనిక మందులను పొలాలలో జల్లేటందుకు, కొత్తరకం యంత్రాన్ని కజక స్థాన్‌లోని కుస్తానై ప్రభుత్వ వ్యవసాయ క్షేత్రంవారు రూపొందించారు. ఒక ప్లాట్‌ఫారంమీద మూడు ఘనపుమీటర్ల ద్రవపదార్థం పట్టేగిన్నె, ఒకపంపు, దానిని పనిచేయించే యంత్రం అమర్చబడివుంటాయి. గొట్టాల ద్వారా ఆ పంపు మందును 85 మీటర్ల దూరంవరకూ జల్లగలదు. ప్రదర్శనంలోవుండే ఆ మందు అనేక రోజులలో పొలమంతటా సమంగా జల్లబడుతుంది.

ఆ వ్యవసాయ క్షేత్రంవారు ఇంతవరకు మూడు యూనిట్లను తయారు చేశారు. వాటిసహాయంతో వారురోజుకు 100 హెక్టార్లపొలాలలో ఈ మందు జల్లుతారు.

....

విద్యార్థులకు మధ్యాహ్న భోజనము

నిజామాబాద్, ఆగస్టు 2

ఈమధ్య నిజామాబాద్ జిల్లాలో చేరిన మెండోరగ్రామము విద్యార్థులకు మధ్యాహ్నభోజనము ఏర్పాటుగురించి ఎన్నికలు జరిగినవి.

(1) రెండుత్తన్న పంచాయతీ అధ్యక్షులు అధ్యక్షుడుగా ఎన్నికయినారు. (2) కార్యదర్శి. ఎన్. పోచయ్య ప్రధానోపాధ్యాయుడు. (3) సహాయ కార్యదర్శి. జి. గంగారాం.

హైదరాబాద్-ఎ

బుధవారం ఆగస్టు 4

405.4 మీ (740 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాతము, 6-40 అం-వా, 6-45 భక్తి రంజని, 6-55 సూక్తి ముక్తావళి, 7-00 తె-వా, 7-15 సంకీర్తనం, 7-30 యస్. రాజమణ్ముఖం 7-45 వి. ఎమఫారే, సితార్ 8-00 అం-వా, 8-15 లలిత సంగీతం. 8-30 వి. లక్ష్మి 9-00 ప్రసార సమాప్తి.

మ॥ 11-45 ఉన్నత పాఠశాలలకు (ఉర్దూ) 12-05 ప్రసార సమాప్తి. 12-30 కార్మికుల కార్యక్రమం, (విజయవాడ నుండి రిలే) 1-00 మహిళాసమాజం 1-30 డి. వి. పలూస్కర్ 1-40 హిం-వా, 1-50 తె-వా, 2-00 కన్నడ శ్రోతలకు 2-10 ఉ-వా, 2-20 వి. ఎ. మఫారే సితార్ 2-30 ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 వస్తుశాంతము, 6-20 హైదరాబాదు లిలలి, 7-00 తె-వా, 7-15 హైద్రాబాద్ లిలలి, 7-30 చిత్రకథంబా 8-00 నాటిక (విజయవాడ నుండిరిలే) 8-30 ఆంగ్లంలో ప్రసంగం 8-45 ఈమాసపుపాట, యమ్. శాంత 8-50 విరామ సంగీతం 8-55 టాపిక్ ఫర్ టు డే, 9-00 అం-వా, 9-15 ఉ-వా, 9-30 ఢిల్లీనుండి రిలే 9-45 వి. ఎ. మఫారే, సితార్ 10-00 నవరస 10-30 అం-వా, 10-35 ప్రసార సమాప్తి. జనగణమన.

హైదరాబాదు-బి

89 42 మీ (3355 కిలోసై)

హైదరాబాద్ మాత్రమే)

ఉ॥ 6-30 హైదరాబాదు ఎ వలె 7-45 ప్రసార సమాప్తి.

8-00 హైదరాబాద్ ఎ వలె 9-00 ప్రసార సమాప్తి.

(42.02 మీ (7140 కిలోసై)
(హైదరాబాద్ మాత్రమే)

మ॥ 11-45 వయొలిన్ నిలయవిద్వాంసుడు 12-05 ప్రసార సమాప్తి. 12-30 కార్మికుల కార్యక్రమం, (విజయవాడ నుండి రిలే) 1-00 మహిళాసమాజం 1-30 డి. వి. పలూస్కర్ 1-40 హిం-వా, 1-50 తె-వా, 2-00 కన్నడ శ్రోతలకు 2-10 ఉ-వా, 2-20 వి. ఎ. మఫారే సితార్ 2-30 ప్రసార సమాప్తి.

60.12 మీ (4990 కిలోసై)

సా॥ 6-00 హైదరాబాదు ఎ వలె, 6-30 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమం, 7-30 ఫిరోజ్ పామెహతా ప్రసంగం యస్. వి. శేషయ్య (విజయవాడ నుండి రిలే) 7-45 హైదరాబాద్ ఎ వలె 8-30 సుబద్ధ సంగీతం 8-45 హైద్రాబాద్ ఎ వలె 9-15 శెప్పుకోతగ్గ వార్తలు 9-30 హైదరాబాదు ఎ వలె 9-45 వి. లక్ష్మి 10-30 హైదరాబాద్ ఎ వలె 10-35 ప్రసారసమాప్తి, జనగణమన.

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాతం, 6-40 అం-వా, 6-45 భక్తి రంజని, 6-55 సూక్తి ముక్తావళి, 7-00 తె-వా, 7-15 చతురంగం, 7-30 బొడ్డపాటి సీతామహాలక్ష్మి, వయొలిన్ 8-00 (అం-వా, 8-15 లలిత సంగీతం హైదరాబాద్ నుండి రిలే) 8-30 హైదరాబాద్ వలె. 9-00 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమం, 1-00 మహిళా సమాజం (హైదరాబాదు నుండి రిలే) 1-30 లలితసంగీతం, 1-40 హిం-వా, 1-50 తె-వా, 2-00 ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 వస్తుశాంతం, (హైదరాబాద్ నుండి రిలే) 6-30 గ్రామస్థుల కార్యక్రమం, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 విరోజ్ పామెహతా ప్రసంగం యస్. వి. శేషయ్య 7-45 వార్తచిత్ర సమీక్ష యస్. జగన్నాథ్ 7-55 విరామ సంగీతం, 8-00 పునర్జన్మ నాటిక రచన, వి. సూర్యనారాయణ 8-30 ఫిల్మ్‌సంగీతం 8-45 వాద్య బృందం 8-55 టాపిక్ ఫర్ టు డే, 9-00 అం-వా, 9-15 భోక్స్, 9-25 విరామ సంగీతం, 9-30 ఢిల్లీనుండి రిలే 9-45 లలిత సంగీతం యం. చిత్తరంజన్, వి. సరళ 10-00 బొడ్డపాటి సీతామహాలక్ష్మి: వయొలిన్ 10-30 అం-వా, 10-35 ప్రసార సమాప్తి, జనగణమన.

సాంఘిక విద్యకు ప్రత్యేక శాఖాధికారి అవశ్యకత

సాంఘిక విద్య అర్హతైనర్ల సదస్సుఅభ్యర్థన

హైదరాబాదు, ఆగస్టు 2

ఇటీవలఆంధ్రప్రదేశ్ రాష్ట్రోపాధ్యాయులయూనియను కార్యాలయములోసాంఘికవిద్యఅర్హతైనర్ల రాష్ట్ర సమ్మేళనమునకు ప్రారంభోత్సవము జరుపు సందర్భమున రాష్ట్ర ఉపాధ్యాయుల సంఘ అధ్యక్షుడు శ్రీ.సి. ముక్తారెడ్డి యస్.యి.ఒల ఉత్సాహమును ప్రశంసించారు.

ప్రజా స్వామ్య ప్రభుత్వముగల మన భారతదేశములో సాంఘిక విద్య అత్యవసరమని ఈ రంగంలో పని చేయువారు వారి సంఘముద్వారా ఉద్యోగ పరిస్థితులను చక్కబెట్టుటలో వాలని ఆయన ఉద్బోధించారు.

రాష్ట్ర ఉపాధ్యాయుల యూనియను ప్రధాన కార్యదర్శి శ్రీ.డి. రాజన్న సాధారణ విద్యకు సాంఘిక విద్యకుగతసంబంధమును విశదీకరిస్తూ సాంఘిక విద్యకు ప్రత్యేక వర్గపు ఉద్యోగస్తులను నియమించ వలెనని సూచించారు.

శాసన మండలి సభ్యుడు శ్రీ.వి.పి రాఘవాచారి సాంఘిక విద్యా కార్యక్రమము ఇంకా చైతన్య వంతము చేయుటకు ప్రజాభిప్రాయమును సమకూర్చ వలెనని యస్.యి.ఓలను ఉద్బోధించారు.

యస్.యి.ఓలకు తగు సాంకేతిక సలహా నివ్వకయే సాంఘిక విద్యా కార్యక్రమమును విమర్శించుట పరిహాసాస్పదమని సాంఘిక విద్యకు ప్రత్యేక డైరెక్టొరేట్‌ను ఏర్పాటు చేయ వలెనని ఆయన నొక్కివక్కాణించారు.

అన్ని జిల్లాలనుండి వచ్చిన ప్రతినిధులు చర్చలలో పాల్గొని ప్రభుత్వమునకు వేతన నిర్ణాయక సంఘమునకు పంప నిశ్చయించిన విజ్ఞాపన పత్రమును వారి సంఘపు నియమావళి యస్.యి.ఓ జాబుచార్టును ఆమోదించారు.

రాష్ట్ర ఉపాధ్యాయుల యూనియను శాఖాగా వారి సంస్థ పనిచేయుటకు కూడా తీర్మానించారు.

కలకత్తాలో క్రమంగా నెలకొంటున్న ప్రశాంతత

కలకత్తా ఆగస్టు2

ఒకటో ఒకటి రెండు సంఘటనలు జరిగినా మొత్తంమీద పరిస్థితి నిన్న ప్రశాంతంగానే వున్నది.

పోతున్న బ్రాముంలోని ప్రయాణీకులమీద ఎవరో బ్రావకం సీసాలను విసరటంవల్ల ప్రయాణీకుల్లో కొందరు గాయపడ్డారు. నగరంలోని మరొక ప్రాంతంలో బ్రాంమీద ఉపాసుల విసరటం వల్ల ప్రమాదం ఏమీ జరుగలేదు. అరెస్టులు కూడా జరగలేదు.

చీకటి పడగానే ముందు జాగ్రత్తను బ్రాములన్నింటిని పిడ్లకు చేర్చాకని బస్సులు అన్ని మామూలుగా నడిచాయి.

దేశరక్షణ చట్టం కింద నిన్న తొమ్మిదిమంది అతివాద పార్టీల నాయకుల్ని అరెస్టు చేశారు.

వియత్‌కాంగ్ స్థావరాలపై అగ్నివర్షం

సప్తమ నౌకాదళపు శాల్పులు

దానాంగ్, ఆగస్టు 2

సప్తమ నౌకాదళానికిచెందిన డిస్ట్రాయర్లు, దానాంగ్ విమానస్థావర సమీపములోవున్న వియత్‌కాంగ్ స్థావరాలపైఫిరంగిగుండ్ల వర్షాన్నికురిపించాయి

రెండుకంపెనీల వియత్‌కాంగ్ దళాలు ఆప్రాంతంలో ఉన్నట్లు ఒక పర్యవేక్షక విమానం గమనించి నౌకాదళంవారికి సలహానిచ్చింది. పర్యవేక్షక విమానపు సంజ్ఞలప్రకారం, నౌకాదళం శాల్పులుచేయటం ఇదే ప్రథమము దాడివల్ల సాధించిన ఫలితమేమిటో ఇంకా అంచనావేయలేదు.

సైగాను నగరంమీద వియత్‌కాంగు దళాలు నేడుకూడా శాల్పులు కొనసాగించాయి. ఒక కొరియా దళం మీద జరిగిన దాడి తిప్పికొట్టబడింది. దక్షిణ వియత్‌నామ్ మధ్యలోనున్న మైదాన ప్రాంతాలకు అమెరికా దళాలు సంపేవిషయం ప్రస్తావించటానికి అమెరికా సైనిక ఉద్యోగి నిరాకరించారు.

కాళికాలయంపై అశనిపాతం

కలకత్తా, ఆగస్టు 2

పిడుగు పడటంచేత కాలీఘట్‌లోని కాళికాలయం నెరెబారింది. ఈ దేవాలయం మూడు వందల సంవత్సరాల క్రితం నిర్మించబడింది. మూలవిగ్రహానికి ఎట్టి నష్టమూ జరుగలేదు; ఎవరూ గాయపడలేదు.

8వ సంయుక్త వారం

గౌరి ప్రొడక్షన్స్:

ఆకాశరామన్న

దర్శకత్వం: జి. విశ్వనాథం. సంగీతం: కోదండపాణి

తా: శాంతారావు, రాజశ్రీ, రాజనాల, రామకృష్ణ, ఎల్. విజయలక్ష్మి, మీనాకుమారి.

కమల్ హైదరాబాద్ రాజేశ్వర్ సికింద్రాబాద్

ఆటలు: 2-00, 5-45, 9-15

మరియు జి. ఆర్. టాకీస్ హన్మకొండ

-పూర్ణా పిక్చర్స్ రిలీజ్.

నేడే చూడండి నేడే చూడండి

దక్షిణ వియత్నాం ప్రధాని రాజీనామా?

టోక్యో, ఆగస్టు 2

దక్షిణ వియత్నాం ప్రధానిఎయిర్ మార్షల్ ఎన్‌గ్యుయన్ కావ్‌కే రాజీనామా యివ్వడానికి విదేశపర్యటనకు వెళ్ళడానికి అంగీకరించారని జపాన్ జాతీయ వార్తాసంస్థ టోక్యో తెలుపుతున్నది.

నేడే చూడండి

ఎస్కేపేడ్ ఇన్ రష్యా
(ఇంగ్లీష్) (రంగుల్లో)
గర్ల్ సీక్స్ ఫాదర్
అత్యద్భుత సాహసకృత్యములుగల పూర్తి వినోద చిత్రం
—: అద్భుతాకర్షణ :—
రాకెట్ టు మూన్
(కలర్‌లో 4 రీల్స్)
ప్రభాత్ - హైదరాబాద్
ప్రతిరోజు 3 ఆటలు:
3-30, 6-30, 9-30
—ఆల్ ఇండియా పిక్చర్స్
1/155 మౌంట్ రోడ్ మద్రాస్, రిలీజ్

నేడే చూడండి నేడే చూడండి



రీగల్ : 6-30, 9-30
ప్యారడైజ్ : 2-30, 6-00, 9-30

నేడే చూడండి నేడే చూడండి

దీపక్ మహల్ - హైదరాబాద్
రోజు 3 ఆటలు: 2-15, 6-00, 9-30

నేడే చూడండి
సుదర్శన్ చిత్రా సమర్పించు
బాక్సర్
తా॥ దారాసింగ్, ముంతాజ్, తబుసమ్, షేరీ, రాజ్‌కపూర్, కమ్మో, మృదుల, కేసరి.
సంగీతం: లక్ష్మీకాంత్ ప్యారేలాల్
దర్శకత్వం: రాధాకాంత్
నిర్మాణం: ద్వారకదాస్, శ్రీనాథ్‌దాస్
అశోక్ హైదరాబాద్ నటరాజ్ సికింద్రాబాద్
ఆటలు: 3-15, 6-15, 9-30 | ఆటలు: 3-30, 6-30, 9-30.
మరియు మార్కండేయ-వరంగల్ హబీబ్ టాకీస్-నాందేడ్
—సుందర్ పిక్చర్స్ సర్క్యూట్ రిలీజ్.

9వ సంయుక్త వారం

సురేష్ పిక్చర్స్
ప్రతిజ్ఞాపాలన
నిర్మాత: పి.యస్.రావు ... దర్శకత్వం: పి.రామానాయుడు

రాహత్ మహల్ - ముషీరాబాద్, హైదరాబాద్
ఆటలు: 6-00, 9-30 —వాణి రిలీజ్

10వ మహత్తరమైన (సోలో) వారం:

జగపతి పిక్చర్స్
అంతస్తులు
నిర్మాత: వి.మధుసూదనరావు ... దర్శకత్వం: వి.రాజేంద్రప్రసాద్

బసంత్ - హైదరాబాద్
ఆటలు: 2-30, 6-00, 9-30.
—వాణి రిలీజ్

నేడే చూడండి నేడే చూడండి
డిమ్ప్లే ఫిలిమ్స్:
ఏక్ సపేరా ఏక్ లుటేరా
తా॥ ఫిరోజ్‌ఖాన్, కుమ్ కుమ్, ఉమాదత్, సుందర్.
నిర్మాత అండ్ దర్శకుడు: నరేష్‌కుమార్
సంగీతం: ఉషాఖన్న
దిల్‌షాద్ హైదరాబాద్ అజంతా సికింద్రాబాద్
ఆటలు: 3-30, 6-30, 9-30
మరియు ప్రకాష్ - గుల్బర్గా మెజిస్టిక్ - జాల్నా
—శ్రీ సినీ కార్పొరేషన్ రిలీజ్.

5-8-65 గురువారం సా॥ 2-45కు
గొప్ప విడుదల

మహాభారతమునుండి గైకొన్న మహోజ్వల పౌరాణిక గాథాచిత్రం

విజయశ్రీ పిక్చర్స్ సమర్పించు జాయ్ ఫిల్మ్స్ వారి:

భీమప్రతిజ్ఞ (తెలుగు)

దర్శకత్వం: చంద్రకాంత్ పాటలు, మాటలు: అనిశెట్టి

కమల్ -హైద్రాబాద్ ప్రభాత్ -నిజామాబాద్

ప్రతిరోజు 3 ఆటలు: 2-45, 6-15, 9-30

— మ్యూజికల్ ఫిల్మ్స్ రిలీజ్

నేడే చూడండి!

పద్మనాభం సమర్పించు

రేఖా & మురళీ ఆర్ట్స్

దేవత

తా॥ ఎన్. టి. రామారావు, సావిత్రి, పద్మశ్రీ నాగయ్య, నిర్మల, పద్మనాభం, గీతాంజలి, మాస్టర్ మురళి (ఝాన్సీ కి రాణి), వంగర.

నిర్మాణం: బి. పురుషోత్తం సంగీతం: ఎస్. పి. కోదండపాణి

దర్శకత్వం: కె. సోమాంబరధరరావు

సాగర్ హైద్రాబాద్ అంజలి సికింద్రాబాద్

ప్రతిరోజు 3 ఆటలు: 2-30, 6-00, 9-10

మరియు లక్ష్మి-వరంగల్ అశోక్-నిజామాబాద్

—వాసి రిలీజ్

మహబూబ్ నగరము పురపాలకసంఘ సమావేశం

పౌరాభివృద్ధి కార్యక్రమాలపై సభ్యుల తీవ్ర విమర్శ

(మా. వి.)

మహబూబ్‌నగర్, ఆగస్టు 2

మహబూబునగర పట్టణ పురపాలక సంఘ సమావేశము జూలై 29 తేదీన జరిగినది. ఈ సమావేశములో చర్చనీయాంశములలో నున్న మాస్టర్ ప్లాన్ విషయములో వచ్చిన తీర్మానములపై నూటికి 80 వంతులు మాస్టర్ ప్లాన్‌కు వ్యతిరేకంగా గృహనిర్మాణాలకు అనుమతి ఇచ్చినట్లు కొన్ని ప్రాంతాలలో ప్లాన్‌పై గట్టి పట్టుదల ఉండటము పాక్షిక దృక్పథమని మున్సిపల్ సభ్యులు కె. బుచ్చన్న శ్రీ నరసింహారెడ్డిగార్లు తీవ్రముగా విమర్శించారు. వీరు విమర్శిస్తూ మూడుసంవత్సరముల నుండి హరిజనవాడలో రోడ్డుపై ఎన్నో తీర్మానములు ప్రతిపాదనకు రాగా ఆ తీర్మానంపట్ల శ్రద్ధచూపకపోవుచున్నారనియు వేల రూపాయలు ఇతరవాడలకు కేటాయించి అవాడలఅభివృద్ధికై సభ్యులు కొందరు కార్యాలయనిర్మాణదారులు శ్రద్ధ చూపుట పూర్తిగా మతపాక్షిక దృక్పథమని అన్నారు. పట్టణ అభివృద్ధి కార్యక్రమాలన్నీ చాలవరకు మతపాక్షికంగా నిర్వహించబడుట దారుణ విచారకరమని మరికొందరు సభ్యులుఅన్నారు. సైదియనిర్మాణానికి 88ఎకరముల భూమిని కొనుటకై యీసమావేశంలో నిర్ణయించబడినది. పౌర వనమునకై కలెక్టరేటు ముందుగల భూమిని స్వాధీనపరచుకొనుటకై ఒక తీర్మానము ఆమోదించబడినది. హరిజనవాడలో నీటిసౌకర్యమునకయి బావులు అవసరమని ఒక తీర్మానము రాగా రెండు బావులు త్రవ్వుటకై నిర్ణయించబడినది. కొన్ని ప్రాంతాలరోడ్ల విషయములోను పన్నులవిషయములో ఆక్షనీర్ కమీషన్ విషయములో మొదలగు వివిధ విషయాలపై సభ్యుల చర్చలు విమర్శనలు జరుపబడి దాదాపు 25 తీర్మానములు ఆమోదించబడినవి. ఈ సందర్భములో న్యాయపైనులో నూతనముగా నిర్మించబడిన నీటిట్యాంక్‌ను ప్రారంభించుటకు రాష్ట్ర ఆర్థిక మంత్రి ఎం. చెన్నారెడ్డి గారిని ఆహ్వానించుటకై నిర్ణయించబడి ఈ ప్రారంభోత్సవము ఆగస్టు11వతేదీన గావించుటకై నిశ్చయింపబడినది. యిందుకు ఆరువందల రూపాయలు వ్యయము గావించుటకై నిర్ణయించబడినది.

5-8-65 గురువారం
సా॥ 3-15కు విడుదల

సికింద్రాబాద్‌లో ప్రథమ పర్యాయం ఒక వారం మాత్రమే నడుస్తుంది

దేవి కర్మాన్:

గంగా-కి-లహరెం

(రంగుల చిత్రం)

దర్శకత్వం: దేవి శర్మ సంగీతం చిత్రగుప్త

తా॥ ధర్మేంద్ర, సావిత్రి, కిషోర్ కుమార్, కుమ్ కుమ్, నజీర్ హుసేన్, రెహమాన్, అజ్రా, మాస్టర్ మహిద్.

ప్యారడైజ్-సికింద్రాబాద్

ఆటలు: 3-15, 6-30, 9-30

ఖాదీ-గ్రామోద్యోగ బోర్డును రద్దుచేసే ప్రతిపాదన లేదు

ప్రభుత్వ ప్రెస్ పునర్వ్యవస్థీకరణకు ప్రత్యేక అధికారి: ఆర్థిక మంత్రి వెల్లడి

హైద్రాబాద్, ఆగస్టు 2

నేడు శాసన సభలో ముఖ్యమంత్రి పదాన న్యాయశాఖ మంత్రి శ్రీ పి. వి. నరసింహారావు ప్రశ్నల శాలంలో శ్రీ పి. వెంకట కృష్ణారెడ్డికి సమాధానమిస్తూ సెక్రటేరియట్‌లో అసెంబ్లీలో పనిచేస్తున్న ఉద్యోగులను ఎల్. డి. సి. ఉద్యోగులలో నియమించడానికి కొన్ని నియమాలను పాటిస్తున్నారని బాటిలో ముఖ్యంగా రాష్ట్ర-సబార్డినేట్ సర్వీసులలో వుండదగు యోగ్యతలతో పాటు 8 ఏళ్ళ సర్వీసు వుండడం అవసరమని చెప్పారు. లా, ఫయినాన్స్, ప్లానింగ్ శాఖలను మినహాయించి మిగతా శాఖలలో అసెంబ్లీలను క్లర్కులుగా నియమించడంలో నియమాలను ఖచ్చితంగాపాటిస్తున్నారని, ఆయా శాఖల కార్యదర్శులు ఆ వ్యక్తుల ప్రత్యేక యోగ్యతలను పరిశీలించి 48వ రూల్ క్రింద వారిని నియమిస్తున్నారని శ్రీ పి.వి.నరసింహారావు వివరించారు. నాలుగుశాఖలలో నలుగురు వ్యక్తుల నియామకములో వారియోగ్యతల పట్ల కొన్ని నియమాలను సడలించిన అంశాన్ని వారు పేర్కొన్నారు.

సెక్రటేరియట్‌లో ప్రతిశాఖ ఎల్. డి. సి. లను నియమించడంలో విడివిడిగా వ్యవహరిస్తాయని, ఆ నియమాలనుజరపడంలో ఎస్టాబ్లిష్‌మెంట్ శాఖలోని డిప్యూటీ కార్యదర్శికి అధికారం వుంటుందని మంత్రి చెప్పారు.

ఆయా శాఖలలో 48వరూలుక్రింద కార్యదర్శులు అసెంబ్లీలను క్లర్కులుగా నియమించడంలో యోగ్యతలను సడలించడానికి అధికారం కలిగివున్నారని అయితే కొన్ని సందర్భాలలో ఆ సడలింపునియమాలక్రింద యోగ్యతలు గల అసెంబ్లీలు లేరని ప్రతిశాఖ కార్యదర్శి ప్రత్యేక పరిస్థితులను పరిశీలించి మాత్రమే వివిధ రీతులలో అసెంబ్లీలను క్లర్కులుగా నియమిస్తున్నారని శ్రీ పి వి. నర్సింహారావు స్పష్టీకరించారు.

శ్రీ రాజగోపాల నాయుడుకు సమాధానమిస్తూ క్రిందితరహా మధ్యతరహా ఆదాయం గలవారికి నిర్మించిన ఇళ్ళను కేటాయించడంలో హౌజింగ్ బోర్డు ప్రత్యేకంగా నిబంధనలను ఏర్పరిచిందని ఆ నిబంధనల్లో అధికారులకు ఇళ్ళు కేటాయించడంలో ప్రాధాన్యం ఇవ్వాలని లేదని మంత్రి చెప్పారు.

1963-64లో బోర్డునిమ్న ఆదాయ వర్గం వారికోసం 200 ఇళ్ళను నిర్మించి మురికివాడలనిర్మూలనకుకృషి చేసిందని మంత్రి వెల్లడించారు. 452 నిమ్న ఆదాయవర్గం వారి ఇళ్ళల్లో అతిగా ఇళ్ళకొరత వున్నందువల్ల 88 ఇళ్ళను ప్రభుత్వ ఉద్యోగులకు కేటాయించడం జరిగిందని శ్రీ నర్సింహారావు వెల్లడి చారు.

శ్రీ రామారావు అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానమిస్తూ పురపాలక సంఘంలో పనిచేసే దైనేజి కార్మికులకు, పార్కు, హోటల కాపలాదార్లకు అవెన్యూ కార్మికులకు, ఇంజనీరింగ్ గ్యాంగుకూలీలకు ఇటీవల ప్రభుత్వం పెంచిన కరువుభత్యాన్ని వర్తింపచేయలేదని, ఆ అంశం పరిశీలనలో వుందని వెల్లడించారు.

శ్రీ యస్. వేమయ్య ప్రశ్నకు ఆర్థిక పరిశ్రమల మంత్రి డా॥ యమ్ చెన్నారెడ్డి సమాధానమిస్తూ ప్రభుత్వ కేంద్ర ముద్రణాలయములో ఆధునికమైన మార్పులు చేపడానికి, ఉద్యోగుల సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించే విషయంలో అవకాశాలను పరిశీలించడానికి ఒక ప్రత్యేకాధికారిని ప్రభుత్వం నియమించిందని వెల్లడించారు.

ఆ ప్రత్యేక అధికారి ప్రభుత్వ ప్రెస్‌లోని వివిధ సెక్షన్‌లను, పరిశీలించారని, ఆ అధికారి, ప్రెస్సుల శాఖలను, కర్నూలు ప్రెస్సును పరిశీలించనున్నారని, అయన 1965 ఆగస్టు ఆఖరులోగా ప్రభుత్వ ప్రెస్సుల పునర్వ్యవస్థీకరణపై తన నివేదికను ప్రభుత్వానికి సమర్పించనున్నారని డా॥ చెన్నారెడ్డి చెప్పారు.

శ్రీ యం. లక్ష్మణస్వామి, శ్రీ పి. సత్యనారాయణరాజుకు సమాధానమిస్తూ ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ ఖాదీ గ్రామోద్యోగ పరిశ్రమల బోర్డును రద్దు చేసే ఉద్దేశ్యం ప్రభుత్వానికిలేదని డా॥ చెన్నారెడ్డి చెప్పారు.

ఏప్రిల్ 64 నుండి అక్టోబర్ 64 వరకు రాష్ట్రములోని 105 ఖాదీ గ్రామోద్యోగపరిశ్రమల యూనిట్లకు మొత్తం6,75,555-95 రూపాయలను అప్పుగా, 1,71,226-18 రూపాయలను గ్రాంట్లుగా బోర్డు మంజూరు చేసి ఇచ్చిందని 1963-64లో హైద్రాబాద్ ఎంపోరియంలో 60వేల రూపాలు నష్టం వచ్చిందని, ఆ సంవత్సరంలో 91,549 రూపాలు ఖర్చు ఎంపోరియంకు జరిగిందని, ఎంపోరియంలో 76 వేల లాభం, 60 వేల రూపాల నష్టం వచ్చిందని మంత్రి వెల్లడించారు.

శ్రీ రాజగోపాలనాయుడుకుఆర్థిక మంత్రి సమాధానమిస్తూ చక్కెర మిల్లులకు ఎగుమతులకోటాను కేటాయించలేదని, అయితే 1964-65లో ఈ మిల్లులు 60,554 టన్నుల చక్కెరను ఉత్పత్తి చేయవలసి వుంటుందని అన్నారు.

కృష్ణాజిల్లాలో 134 కాటన్ జిన్నింగ్ సొసైటీలు రిజిస్టర్ కాగా ప్రస్తుతం 6మాత్రమే పనిచేస్తున్నాయని మంత్రి వెల్లడించారు.

న్యాయశాఖామంత్రి శ్రీ పి వి. నర్సింహారావు, శ్రీ రాజగోపాల నాయుడు ఇంకా ఇతరులకు సమాధానమిస్తూ కెమిస్ట్రీలో పేపరు తరగతులను ఈసంవత్సరంనుండి ఉస్మానియా-ఆంధ్ర విశ్వవిద్యాలయాలలో ప్రారంభించారని చెప్పారు.

శ్రీ తెన్నేటి విశ్వనాథం, శ్రీ పి వి. సత్యనారాయణరాజుకు సమాధానమిస్తూ నగరంలోని 7మిషన్ స్కూళ్ళు ఫీజులు పెంచేశాయని, ఈ స్కూళ్ళు ప్రభుత్వ గ్రాంట్లను తీసుకోడములేదు కాబట్టి బాటిలో బాలికలకు ఉచిత విద్యా సౌకర్యం కలుగజేయుమని ప్రభుత్వం కోరడానికి అవకాశము లేదని మంత్రి చెప్పారు.

కల్తీమందుల అమ్మకాన్ని నిరోధించడానికి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడిసిన్ సంస్థలో 8 నుండి 20వరకు డ్రగ్ ఇన్స్పెక్టర్ల సంఖ్యను పెంచారని ఆరోగ్యమంత్రి శ్రీ శివరామప్రసాద్ శ్రీ కొండయ్యకు తెలియజేశారు.

20జిల్లాలలో ప్రతిజిల్లాకు ఒక టి. బి క్లినిక్ చొప్పున మొత్తం 88టి.బి. క్లినిక్‌లు రాష్ట్రంలో వున్నాయని ఆరోగ్యమంత్రి శ్రీ ఎ. సర్వేశ్వర రావుకు తెలియజేశారు.

రాష్ట్ర సాంఘికవిద్యా ఆర్గనైజర్ల సంఘం

హైద్రాబాదు, ఆగస్టు 2

శ్రీ జి. రామకృష్ణయ్య (చిత్తూరు) రాబోవు సంవత్సరమునకు రాష్ట్ర సాంఘిక విద్యాఆర్గనైజర్ల సంఘమునకు అధ్యక్షుడుగా ఎన్నుకోబడ్డారు.

ఇతర పదవులకు ఎన్నుకోబడ్డవారు:- శ్రీయుతులు యం. వెంకటనారాయణ, ఎ. యస్. శేషాచారి ఉపాధ్యక్షులు, శ్రీ యల్. వేణుగోపాలరావు కార్యదర్శి- కోశాధిపతి శ్రీయుతులు కె. బ్రహ్మయ్య, ఎం. నరసింహారావు, వి. లక్ష్మీనారాయణ సంయుక్త కార్యదర్శులు.

జిల్లాలో తఖ్కావి ఋణాల వసూలు

మహబూబ్‌నగర్ జిల్లాలో తఖావి ఋణాలను వసూలు చేయుటకై జిల్లా కలెక్టరు యస్. యన్. ఆచంట ఐ.ఏ.యస్‌గారు ఆయా తహశీల్దార్లకు ఆదేశము ఇచ్చినట్లు తెలిసినది. వీరిఆదేశాను సారము మహబూబ్ నగరము తహశీల్దారు. వెంకట్రామారావు గారు ఋణాలవసూలుకై గ్రామాలపర్యటన గావించుచున్నారు. గ్రామాలలో రైతులు వ్యవసాయ పోగుబడికి అర్థికముగా ఎంతో ఇబ్బందిపడుతున్నారు. ఈఋణాల వసూలుకై అధికారులు గ్రామాలలో కొంత సడలింపుకై ఖరిని అవలంబించుచున్నారట. మొదట పశువులను వ్యవసాయ పరికరాలను హర్రాజుచేస్తామని భయపెట్టుచున్నారని తెలిసినది. గ్రామాలలో ఆహార ధాన్యాల కొరతవల్ల ప్రజలు ఇబ్బందిపడుతున్న వర్తమాన కాలములో ఈ ఋణాల వసూళ్లు పెద్దచిక్కుసమస్యగా ఏర్పడినట్లుఆయాశాఖాధికారులవల్ల వార్తలు వచ్చుచున్నవి. జిల్లామొత్తంలో ఈ ఋణాలు వసూలు కావటము చాలదుర్లభమని అధికారులు, అనధికారులు ఇచ్చట భావించుచున్నారని తెలిసినది.

గ్రామాలలో కిరసనాయిల్ కొరత: ప్రజల ఇబ్బంది

మహబూబ్‌నగర్ జిల్లాలో గ్రామాలలో కిరసనాయిల్ లభించక చాలా ఇబ్బంది పడుచున్నారని తెలిసినది కొన్ని గ్రామాలలో ప్రజలు చిన్న చిన్న వ్యాపారస్తులు కిరసనాయిలు ఏదోవిధంగా ప్రజలకు అందజేస్తూ ఉంటే కొందరు అధికారులు వ్యాపారస్తుల భయపెట్టి లంచాలు గడిస్తున్నారట. ఈమధ్య కల్వకుర్తి తాలూకాలో వాగిళ్ళఅను ఒక గ్రామములో ఇలాంటి సంఘటన ఒకటి జరుగగా గ్రామమంతా దీపాలులేక అంధకారంలోమునిగినట్లు తెలిసినది. గత కొంత కాలము గ్రామాలలో దీపాలు లేని గృహాలు ఒకటిరెండు ఉండేవి. ప్రస్తుతము కిరసనాయిల్ కొరతవల్ల గ్రామాలకు గ్రామాలు దీపాలు లేక అంధకారములో మునిగిపోవుచున్నట్లు తెలిసినది.

మేలిరకం గ్రాఫైట్ మూసల తయారీ

రాజమహేంద్రవరములో పరిశోధనా కేంద్రము

హైద్రాబాద్, ఆగస్టు 2

తూర్పుగోదావరిజిల్లా రాజమహేంద్రవరములో గ్రాఫయిట్ మూసలు తయారుచేయువారికిసహాయపడుటకు ఒక పరిశోధనా కేంద్రమును ప్రారంభించారు.

ఈ మూసలు తయారుచేయు అనేకమంది పనివాండ్రు వారికి దొరుకు తక్కువ రకపు గ్రాఫయిట్‌ను యీ కేంద్రములో శుభ్రము చేయించుకొంటున్నారని ప్రభుత్వాధికారి ఒకరు చెప్పారు.

ఉత్తమ రకపు గ్రాఫయిట్ మూసలను తయారు చేయుటకై ముడిపదార్థములను వివిధ నిష్పత్తులలో కలిపి ఈ కేంద్రములో పరిశోధనలు సల్పుతున్నారు.

కేరళలో అర్చకుల సమ్మె

త్రివేంద్రం, ఆగస్టు 2

కేరళ రాష్ట్రంలోని అర్చకులు, ఇతర దేవాలయ సిబ్బంది నిన్న సమ్మెచేశారు. భక్తులు తెచ్చిన పూలు, పండ్లు వారు స్వీకరించలేదు; దేవుళ్ళకు అర్చన చేయలేదు. పలువురు భక్తులు అర్చించకుండానే తిరిగిపోవలసి వచ్చింది. కేరళ దేవాలయ నిర్వహణ బోర్డు ఆధీనం లోని 750 మంది "డి మాండ్ల దిన" కార్యక్రమంలో పాల్గొన్నారు. వీరు జీతభత్యాల హెచ్చింపును, కాంట్రాక్టిక సహాయాన్ని కోరుతున్నారు. ఆగస్టు 17 న వీరు ప్రత్యక్షచర్యకు పూనుకుంటారట. ఈ అర్చకుల యూనియన్ కూడా ఎర్రజండాను కలిగిఉంది.

కచ్ ఒప్పందానికి వ్యతిరేకంగా యస్. యస్. పి. ఆందోళన

న్యూఢిల్లీ, ఆగస్టు 2

సంయుక్త సోషలిస్టుపార్టీ మాజీ కార్యదర్శి శ్రీ రాజ్‌నారాయణ్, వీరిపార్టీకిచెందిన ఇతర నాయకులు, ఇతరప్రతిపక్షాలనాయకులు నిన్ననగరములో జరిగిన బహిరంగసభలో కచ్ ఒప్పందాన్ని వ్యతిరేకించాలని ఉద్బోధించారు. కచ్ ఒప్పందానికి నిరసన తెలుపుటకు ఈ పార్టీ దేశవ్యాపితంగా సాగిస్తున్న ఆందోళనలో భాగంగానే ఈ సభ జరిగింది.

కచ్ ఒప్పందం ప్రజలకు అంగీకారముకాదుగనుక రద్దుచేయాలని బహిరంగసభలో తీర్మానించారు. ఈఒప్పందమువల్ల భారతదేశం ఏకొద్దియిన్నా భూభాగాన్ని కోల్పోవలసివచ్చినట్లయిన తీవ్రమైన పరిస్థితి ఏర్పడుతుందని తీర్మానం హెచ్చరించింది.

ఇదోరులో ఆందోళన

కచ్ ఒడండడికకు వ్యతిరేకంగా, సంయుక్త సోషలిస్టుపార్టీ నాయకత్వాన నగరంలో ఆందోళన సాగుతుంది. నిన్న ప్రదర్శకులు హింసాచర్యలకు పూనుకోవడంచేత, కొందరు పోలీసు ఉద్యోగులతోపాటు, మొత్తం తొమ్మిదిమంది గాయపడ్డారు.

ఢిల్లీలో ఆందోళన

సంయుక్తసోషలిస్టుపార్టీ సంయుక్త కార్యదర్శి ధనిక్‌లాల్ మండల్‌తో సహా సంయుక్త సోషలిస్టుపార్టీ కార్యకర్తలు 14 మందిని పోలీసులు అరెస్టు చేశారు.

నగరంలో ఊరేగింపు ప్రభాతఫేరీలు జరిగాయి.

జహీరాబాద్ పంచాయత్‌సమితి సమావేశం

ఉద్యోగులు శ్రద్ధగా పనిచేయాలని కలెక్టర్ ఉద్బోధ

సంగారెడ్డి, ఆగస్టు 2

జహీరాబాద్ పంచాయత్ సమితి సర్వసభ్య సమావేశము మొన్నజహీరాబాద్ సమితి కార్యాలయములోజరుపబడ్డది. ఈ సమావేశమునకు మెదక్ జిల్లా కలెక్టరు శ్రీ ఖాదరీఖాన్ హాజరయ్యారు.

జహీరాబాద్ పంచాయత్ సమితి అధ్యక్షుడు శ్రీ నరసింహారెడ్డి ఈ సమావేశములో ప్రసంగిస్తూ వివిధపథకముల క్రింద రైతులకు 2 82,727-55 రూపాయలు ఋణములక్రిందమంజూరు చేయబడ్డాయి; కాని ఇంతవరకు 9,894 - 91 రూపాయలు మాత్రమే పై ఋణములనుండి వసూలు చేయబడ్డాయని వ్యక్త పరిచారు.

ఈ ఋణముల వసూలు చేయుటకు ఒక్క ఇన్స్పెక్టరు మాత్రమే నియమించబడినందున స్వల్ప మొత్తము వసూలు అయిందని, ఈ ఋణములను సాధ్యమైనంత త్వరగా వసూలు చేయుటకు మరియొక ఇన్స్పెక్టరును నియమించుటకు తగుచర్య తీసికొంటానని కలెక్టరు శ్రీ ఖాదరీఖాన్ సమావేశములో ప్రసంగించు సందర్భమున వెల్లడి చేశారు.

విశేషప్రదర్శింపబడిన ప్రజాస్వామ్య శక్తులు ఏ విధముగా పనిచేయుచున్నాయను విషయమును గమనించుటలో పంచాయత్‌సమితి సభ్యులు చాలమెళకువతో ప్రవర్తించవలెనని, ఏనాడైతే పంచాయతీ సమితి సభ్యులు సమితి ఉద్యోగస్తులు, జిల్లా ఉద్యోగస్తులు వారివారి విధ్యుక్త ధర్మములు వెరవేర్పుటలో ఏవైన పొరబాట్లు చేసినవారిని ప్రశ్నించి వాటిని చక్కదిద్దగలరో అదినమే సుదినమని కలెక్టరు ఉద్ఘాటించారు.

జహీరాబాద్ బి. డి. ఓ. వందన సమర్పణ చేశారు.

తలెగాక చెరువు గండి పూడ్చివేత

పూనా, ఆగస్టు 2

వర్షాలు అధికంగా కురవటంచేత, ఇచ్చటికి ఇరవై మైళ్ళ దూరంలోవున్న తలెగాక చెరువుకు 20 అడుగుల గండి పడింది. ఈ గండిని నిన్న ఉదయం పూడ్చినట్లు పోలీసు రిపోర్టులవల్ల తెలుస్తున్నది.

చెరువులోని నీరంతాపోయి, ప్రస్తుతం మూడడుగులలోతు నీరు మాత్రమేవున్నది. దానికి తోడు నేడు వర్షం కూడా తక్కువగానే వుంది. అందుచేత పరిస్థితి ఆశజనకంగా ఉంది

పోలీసులు, చెరువుకట్టను కాపాలా కాస్తున్నారు.

చెరువుసమీపంలోని పల్లపు భూములలో నివసిస్తున్న ప్రజలను ఇంతకు పూర్వమే అచటనుండి రక్షిత ప్రాంతాలకు తరలించినట్లు సమాచారం అందింది.

5 1/2 శాతం

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి ఋణం (1977)

విడుదల రేటు రూ. 99.50-శాతం

1965 ఆగస్టు 23వ తేదీన ప్రారంభం

సుమారుగా రూ. 9 కోట్లు కాగానే యీ ఋణం ముందుగా తెలియపరచబడకుండానే మూసివేయబడుతుంది. ఎట్టి పరిస్థితులల్లోనూ 1965 ఆగస్టు 28వ తేదీ వ్యాపారముగింపు సమయంమించి తీసుకోవడం జరుగదు.

దరఖాస్తులను (ఎ) బెంగుళూరు, బొంబాయి (పోర్టు, బైకులా), కలకత్తా, మద్రాసు, నాగపూర్, కొత్తఢిల్లీల్లోని రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా కార్యాలయాలలో గాని (బి) పాట్నాలోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కార్యాలయాలలో గాని (సి) ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రభుత్వ ట్రెజరీ పనులను నిర్వహిస్తున్న స్టేట్ బ్యాంక్ ఆఫ్ మైసూర్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్ బ్రాంచీలలోగాని (డి)-అంశం 'సి' వల్ల అవర్తింపబడని ప్రాంతాలలోగల స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచీలలోగాని (ఇ) రాష్ట్రంలో అంశాలు 'సి' మరియు 'డి'ల వల్ల అవర్తింపబడని ప్రాంతాలలోగల ప్రభుత్వ ట్రెజరీలలోగాని, సబ్ ట్రెజరీలలోగాని తీసుకుంటారు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఏ ట్రెజరీనుండైనా, సబ్ ట్రెజరీనుండైనా, లేదా పైన పేర్కొన్న ఏ కార్యాలయంనుండైనా ప్రాంచీనుండైనా దీనికి సంబంధించిన వివరాలు తెలుసుకొనవచ్చును.

6-8-65 శుక్రవారం ఉ॥ 11-30 గంటలకు
గొప్ప విడుదల

కాశ్మీర సుందర ప్రకృతి వైభవంతో నిత్యనూతనమైన మనోజ్ఞ సంగీతంతో అపూర్వ చిత్రీకరణతో సమర్పింపబడుతున్న ఉత్సాహభరిత చిత్రం....

జి. పి. సిప్పీ ఫిల్మ్స్:

మేరేసనమ్

(ఈస్ట్‌మన్ కలర్)

దర్శకత్వం: అమర్ కుమార్ స్క్రీన్‌ప్లే అండ్ సంభాషణలు: రాజేందర్ సింగ్ బేడి సంగీతం: ఓ. పి. నయ్యర్

తా: ఆషాపారేఖ్, విశ్వజిత్, ప్రాణ్, రాజేంద్రనాథ్, ధుమల్, అచలసచదేవ్, నజీర్ హుసేన్, దేవ్‌కృష్ణ మరియు ముంతాజ్.

లిబర్టీ-బషీర్‌బాగ్, హై ప్రకాష్-మంగళ్‌హాట్, హై

ఆగస్టు 6 శుక్రవారం నుండి 8 ఆదివారంవరకు ప్రతిరోజు 4 ఆటలు: 11-30, 3-00, 6-30 మరియు 9-45.

నటరాజ్- సికింద్రాబాద్

ఆగస్టు 6 శుక్రవారం నుండి 8 ఆదివారంవరకు ప్రతిరోజు 4 ఆటలు: 11-30, 3-00, 6-30, మరియు 9-45.

అన్ని థియేటర్లలో ఉ॥ 10-00 నుండి 1-00 గం॥ మరియు ఆటల సమయాలలో అడ్వాన్సు బుకింగ్

—శ్రీ బాలాజీ పిక్చర్స్ రిలీజ్

6-8-65 శుక్రవారం మ॥ 12-30కు విడుదల

చట్ట నిరోధకులు, చట్టం చేయువారిని గ్రుడ్డివారుగా భావిస్తారు. అయితే చట్టం మరోవిధంగా తలస్తుంది.

వీనా చిత్రా ప్రెజెంట్స్:

"బేఖబర్"

(వయోజనులకు మాత్రమే)

తా॥ దారాసింగ్, సయీదాఖాన్, నైలేష్, అన్వర్, మధుమతి, జీనత్ (చీత) బ్యారన్ ఎల్. వొంచెత్ (రెజ్లర్), రీటా (బ్యాలరెటి డ్యాన్సర్) సమ్మీ, భగవాన్.

దర్శకత్వం: నానాభాయ్ భట్ సంగీతం: మహిందర్

రాయల్ హైదరాబాద్ మనోహర్ సికింద్రాబాద్

—శ్రీ సిని కార్పొరేషన్ రిలీజ్

Edited Printed and Published by N. Narotham Reddy M. A. for the Golkonda Publications Ltd. Golkonda Printing Press, Hyderabad (A.P.)